పుట్టగొడుగుల్లా.. 'అకాడమీలు'

- నీట్, ఐఐటి పేరుతో నిర్వహణ
- లక్షల్లో ఫీజుల వసూలు



ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఇప్పటి వరకూ పెద్ద పెద్ద నగరాల్లో ఉన్న అకాడమీలు ఇప్పుడు ఉమ్మడి కర్నూలు జిల్లాలోనూ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. నీట్, ఐఐటి లాంటి వివిధ పేర్లతో వాటి నిర్వహణ సాగుతోంది. లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ సామాన్య, మధ్యతరగతి విద్యార్థులను దోచుకుంటున్నాయి...

నీట్, ఐఐటి-జెఇఇ అకాడమీలు ఎప్పుడూ లేనంతగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈ ఏడాది ఏర్పాటయ్యాయి. ప్రతి ఏడాదీ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. కాలేజీలు ఉన్న వాటిలోనే కోచింగ్ ఇస్తున్న కళాశాలలు ఇప్పటికే ఉండగా కొత్తగా ప్రత్యేకంగా అకాడమీల పేరుతో సంస్థలు మొదలయ్యాయి. కర్నూలు నగరంలో చిన్న, పెద్ద ప్రయివేటు అకాడమీలన్నీ కలిపి పదికి పైనే ఏర్పాటయ్యాయి. వాటిలో అధికంగా నీట్‌కు సంబంధించిన అకాడమీలు ఉన్నాయి. అదే సంస్కృతి నంద్యాల, ఆదోని వంటి పట్టణాలకూ పాకింది. ప్రయివేటు జూనియర్ కళాశాలల్లోనే నీట్, ఐఐటి కోచింగ్ పేరుతో తరగతులను నడుపుతున్నారు. ఇలా నంద్యాలలో 5 కళాశాలల్లో, ఆదోనిలో 4 కళాశాలలో కోచింగ్‌ను నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా అకాడమీలు ఏర్పాటు చేసిన వాటిలో లక్షల్లో ఫీజులను వసూలు చేస్తున్నారు. కర్నూలు నగరంలోని అకాడమీల్లో లాంగ్‌టర్మ్ శిక్షణ పేరుతో లక్షన్నర నుంచి రెండున్నర లక్షల వరకూ ఫీజులను వసూలు చేస్తున్నారు. 40 రోజుల పాటు శిక్షణ ఇచ్చే షార్ట్‌టర్మ్ కోచింగ్ ఈ వేసవిలో నడిపారు. వాటి కోసం రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకూ ఫీజులను వసూలు చేశారు. వాటితో పాటు మెటీరియల్ కోసం అదనంగా ఫీజులు బాదుతున్నారు. రూ.12 వేల నుంచి రూ.15వేల వరకూ మెటీరియల్ ఫీజులను వసూలు చేస్తున్నారు. సాధారణంగా వివిధ పరీక్షలకు శిక్షణ ఇచ్చే కోచింగ్ సెంటర్లకు అనుమతులు అవసరం లేకపోయినా ప్రత్యేకంగా అకాడమీల పేరుతో ఏర్పాటు చేసిన సంస్థలు పలు అనుమతులను తీసుకోవాల్సి ఉంది. అయినా కొన్ని అకాడమీలు ఎలాంటి అనుమతి తీసుకోకుండా ఇష్టారాజ్యంగా తరగతులను నిర్వహిస్తున్నారు. సంస్థలో ఎంత మంది శిక్షణ పొందుతున్నారో తెలుపుతూ అధికారులకు లెక్కలు సమర్పించాల్సి ఉండగా అలాంటివి చాలా వాటిల్లో పాటించడం లేదు.

ప్రకటనలతో ఆకర్షిస్తూ...

కొత్తగా ఏర్పాటైన నీట్, జెఇఇ అకాడమీలు ప్రకటనలతో విద్యార్థుల ను ఆకర్షిస్తున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో పెద్ద పెద్ద హోర్డింగులు ఏర్పాటు చేసి విద్యార్థుల దృష్టి పడేలా చేస్తున్నారు. దాంతో పాటు పెద్ద పెద్ద సంస్థలు పిఆర్‌ఒలను నియమించుకుని విద్యార్థులను చేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ మధ్య తరగతి, సామాన్య కుటుంబాలకు చెందిన విద్యార్థులు సైతం ఆ అకాడమీల్లో చేరేలా ఆకర్షిస్తున్నారు. అధిక ఫీజుల మోత మోగిస్తున్నా వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాల్సిన అధికారులు ఆ మేరకు చర్యలు చేపట్టకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి.

ఉద్యమాల మార్గదర్శి ఎంహెచ్

వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్

ఎంహెచ్ వర్ధంతి సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఉద్యమాల మార్గదర్శి, అక్షరాల రూపశిల్పి, ఆశయాలను ఆచరణను మేలవించుకున్న అరుదైన నేత మోటూరి హనుమంతరావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి కొనియాడారు. ఆదివారం కార్మిక కర్షక భవన్‌లో సిపిఎం నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్ అధ్యక్షతన మోటూరి హనుమంత రావు 22వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. గౌస్‌దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ మాట్లాడుతూ ఉద్యమఫలం, గళం, కలం మోటూరు హనుమంతరావు సొంతమని చెప్పారు. ఎంహెచ్‌గా రెండక్షరాలతో నిలిచిపోయిన ఆ మనిషి ఉద్యమాలు మార్గదర్శి, రాజీ పడని సిద్ధాంత బలం, కట్టుతప్పని పట్టుదల ప్రమాణాలకు ప్రతిరూపమైన ప్రయాణం మోటూరుదని అన్నారు. ప్రతిభ ప్రజాసేవ ఆయన సొంతమని, సమాజంలో పదవుల కోసం పాకులాట,సంపదకోసం వెంపర్లాట, అసహన దూషణలు, నీతిమాలిన మీడియా ధోరణులు, ప్రబలుతున్న ఈ రోజున మోటూరు హనుమంతరావు విలక్షణమైన ఆదర్శంగా గోచరిస్తారని అన్నారు. ఆయన సుదీర్ఘ రాజకీయ జీవితం సంపాదకకృషి, పార్లమెంటరీ ప్రస్థానం, నిరాడంబరత్వం, నిబద్ధత నేటి తరానికి మార్గదర్శకమవుతాయన్నారు. దశాబ్దాల పాటు ఆయన నాయకత్వంలో నడిచిన నాటి నాయక శ్రేణికి తదుపరి తరంలో తనతో సన్నిహితంగా మసలిన మాలాంటి వారికి కూడా ఆయన జ్ఞాపకంగా ఉంటారని అన్నారు. నిర్బంధాలు, నిషేధాల మధ్యనే ఆయన నాయకత్వం నడిచిందన్నారు. ముందుగా మోటూరి హనుమంత రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి జనరల్ మేనేజర్ టి.నరసింహా, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు మహమ్మద్ షరీఫ్, ఎం.విజయ్, డి.అబ్దుల్ దేశాయ్, కె.రామకృష్ణ, గురు శేఖర్ పాల్గొన్నారు.

ఎంఇఒల కౌన్సిలింగ్ పూర్తి

55 మండలాలకు ఎంఇఒల నియామకం

కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న కర్నూలు, నంద్యాల జిల్లాల విద్యాశాఖ అధికారులు రంగారెడ్డి, సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ సామ్యూల్ పాల్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారి 2 పోస్టుకు ఆదివారం ఉమ్మడి కర్నూలు జిల్లా ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. నగరంలోని స్థానిక మాంటిసోరి పాఠశాలలో జరిగిన కౌన్సిలర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సీనియర్ గ్రేడ్2 ప్రధాన ఉపాధ్యా యులకు ఎంఇఒ 2 పోస్టులను కేటాయించారు. కర్నూలు నంద్యాల జిల్లాల విద్యాశాఖ అధికారులు రంగారెడ్డి, సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ సామ్యూల్ పాల్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎంఈఓ 2 కౌన్సిలింగ్ పూర్తి అయినట్లు 55 మంది ప్రధానోపాధ్యాయులు ఎంఇఒ పోస్టులు ఎంపిక చేసుకుకున్నట్లు డిఇఒ రంగారెడ్డి తెలిపారు. వారికి ఈరోజే పోస్టింగ్ ఆర్డర్ ఇస్తారు. వారు వెంటనే రిలీవ్ అయి కొత్త పోస్టులో సోమవారం చేరాలని తెలిపారు. వారికి ఎలాంటి సమయం లేదని తప్పనిసరిగా చేరాలని డిఇఒ తెలిపారు. వారందరూ సెల్ఫ్ రిలీవ్త్తె సీనియర్‌కు ఛార్జ్ అప్పగించాలన్నారు.

మండలం	ఎంఇఒ పేరు	మండలం	ఎంఇఒ పేరు
కర్నూల్ అర్బన్	విజయ కుమారి	కోసిగి	నాగేశప్ప
కర్నూల్ రూరల్	వినోద్ కుమార్	కొత్తపల్లి	ఇనాయ తుల్లా
కల్లూరు	వనజ కుమారి	కౌతాళం	శోభారాణి
గూడూరు	నాగరాజు	క్రిష్ణగిరి	శ్రీరంగం
ఓర్వకల్	ఓంకార్ యాదవ్	మద్దికే ర	గోపాల్
ఆదోని	శ్రీనివాసులు	మహానంది	లింగన్న
ఆళ్లగడ్డ	బాలగంగాధర్	మంత్రాలయం	రాగన్న
ఆలూరు	చిరంజీవి రెడ్డి	మిడుతూరు.	శ్రీనాథ్
ఆస్పరి	తిరుమల రావు	నందవరం	రఘునాథ్
ఆత్మకూర్	సురేష్	నందికొట్కూరు	శ్రీనివాసులు
బనగానపల్లె	శ్రీనివాసులు	నంద్యాల	శివరాం ప్రసాద్
బేతంచర్ల	జనార్దన్ గౌడ్	అవుకు	వెంకటేశ్వర రెడ్డి
చాగలమర్రి	నయంతుల	పగిడాల	మురళీమోహన్ రెడ్డి
సి బెళగల్	ఆదం బాష	పాములపాడు	సుభాషిని దేవి
చిప్పగిరి	బాలా నాయుడు	పాణ్యం	సుబ్రమణ్యం
దేవనకొండ	విజయనిర్మల దేవి	పత్తికొండ	రమేష్
డోన్	రాజేశ్వరి	ప్యాపిలి	వెంకటేశ్వర నాయక్
దొర్నిపాడు	రామచంద్రయ్య	పెద్ద కడుబూరు	రామ్మూర్తి
గడివేముల	వసుంధర దేవి	రుద్రవరం	నాగేశ్వర లక్ష్మి
గోనెగండ్ల	నీలకంఠ	సంజామల	ఈశ్వరయ్య
గోస్పాడు	సురేంద్రనాథ్	సిరివెళ్ల	నాగార్జున రెడ్డి
హాల హర్వి	శ్రీనివాస్ రెడ్డి	శ్రీశైలం	కలీముల్లా
హోళగుంద	జగన్నాథం	తుగ్గలి	రామ వెంకటేశ్వర్లు
జూపాడు బంగ్లా	శ్రీనివాసులు	ఉయ్యాలవాడ	వీర ప్రతాపరెడ్డి
కోడుమూరు	కోటి శరభయ్య	వెల్దుర్తి	రమేష్
కోవెలకుంట్ల	వెంకటసుబ్బయ్య	వెలుగోడు	నాగ బ్రహ్మయ్య
కొలిమిగుండ్ల	అబ్దుల్ కలాం	ఎమ్మిగనూరు	మధుసూదన్ రాజు

వ్యాక్సిన్‌తో రోగాల నియంత్రణ

- జిల్లాలో పగడ్బందీగా వ్యాక్సినేషన్
- ప్రజాశక్తితో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ప్రవీణ్ కుమార్

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

"జిల్లాలో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహిస్తుం డడంతో అనేక రోగాలు నియంత్రణలో ఉంటున్నాయి. ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో పాల్గొంటున్న వైద్య సిబ్బందికి ప్రజలు పూర్తిగా సహకరిస్తే కొన్ని రోగాలను పూర్తిగా రూపుమాపవచ్చు." అనిజిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రజాశక్తితో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు.

మీ ఉద్యోగ బదిలీ ప్రస్థానం గురించి తెలపండి?

డిఐఒ : కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి పోస్ట్ ఇంచార్జిలపై నడుస్తున్న సమయంలో తనకు డిఐఓగా పూర్తిస్థాయి బాధ్యతలు ఇచ్చారు. ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా 2022లో డిప్యూటీ సివిల్ సర్జన్‌గా నెల్లూరు జిల్లా గూడూరు మండలం బాలిరెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ అయ్యాను. కొంతకాలం అక్కడ పని చేశాక 2023 జనవరిలో డిఐఒగా మళ్ళీ జిజిహెచ్ కర్నూల్‌కు బదిలీపై వచ్చాను.

జిల్లాలో ఇమ్యూనైజేషన్ కార్యక్రమాన్ని ఎలా నిర్వహిస్తున్నారు?

డిఐఒ : జిల్లాలో ఇమ్యునైజేషన్ కార్యక్రమం పగడ్బందీగా నిర్వహిం చడానికి ఒక ప్యాటన్ ఉంది. అందులో కిందిస్థాయి నుంచి ఆశా వర్కర్లు-ఏఎన్ఎమ్స్-హెల్త్ సూపర్వైజర్లు-పిహెచ్ఎన్ (పబ్లిక్ హెల్త్ నర్స్)-సిహెచ్ఓ (కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్)-వైద్యులు-ప్రోగ్రాం ఆఫీసర్స్ (పి ఓ)-డివిజన్ హెడ్స్-డిఎంహెచ్ఓ. ఇలా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రభుత్వ జీవో 143 ప్రకారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది 14 మందినీ నియమించారు.

ఇమ్యూనికేషన్ చేపట్టడానికి ఏర్పాటు చేసిన షెడ్యూలు ఏమిటి?

డిఐఒ : ప్రభుత్వం జిల్లాలో ఇమ్యునైజేషన్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వారికి అవగాహన పెంచేందుకు ప్రత్యేకమైన షెడ్యూలును రూపొందించింది. ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించడం. ప్రతి మంగళవారం ఆశా డే పురస్కరించుకుని వారితో సమావేశం, ప్రతి బుధవారం ఇమ్యునైజేషన్ కార్యక్రమం, ప్రతి గురువారం (అనీమీయా) రక్తహీనతపై అవగాహన, రక్త పరీక్షలు నిర్వహణ, మందుల వినియోగం, ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే గా నిర్వహించడం, ప్రతి శనివారం ఇమ్యునైజేషన్ లో భాగంగా అవుట్ రీచ్ ఏరియాలలో కార్యక్రమాన్ని చేపట్టడం. ఈ షెడ్యూల్ ప్రకారంగా జిల్లా వ్యాప్తంగా వైద్య సిబ్బంది తమ తమ పరిధిలో కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది.

ఇమ్యునైజేషన్ ఎవరెవరికి ఇస్తున్నారు? ఎలాంటి వ్యాధుల కోసం ఇస్తున్నారు?

డిఐఒ : వ్యాధులు రాకుండా నియంత్రించేందుకు ముందస్తుగా టీకాల ను వేయిస్తారు. ఇమ్యూనైజేషన్ కార్యక్రమం ప్రధానంగా చిన్నపిల్లలకు, గర్భవతులకు, బాలింతలకు, ప్రత్యేక సమయాల్లో ప్రజలందరికీ, బాధితులం దరికీ టీకాలు వేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. చిన్నపిల్లల్లో, గర్భవ తుల్లో, బాలింతలలో రక్తహీనత లేకుండా ఉండేందుకు టీకాలు వేయడం అందించడం జరుగుతుంది. ఇది ప్రాథమికంగా ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు క్షేత్రస్థాయిలో రక్తహీనత ఉన్నవారిని గుర్తిస్తారు. వారికి ప్రతి గురువారం ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు ఇస్తారు. గర్భం దాల్చిన 12 వారాలలోపు వారి పేర్లను నమోదు చేసి ఐడి నెంబర్ ఇవ్వడం జరుగుతుంది. ఎంసిపి చైల్డ్ ప్రొటెక్షన్ కార్డును కేటాయించి అందులో అన్ని వివరాలను నమోదు చేస్తారు. పుట్టిన బిడ్డకు బర్త్ ప్లాన్ చేయించడం జరుగుతుంది.

ముందస్తు చర్యలు తీసుకుంటున్నా ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయి?

డిఐఒ : గర్భవతులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం పట్ల ముందస్తు జాగ్రత్తలు ఎన్ని తీసుకుంటున్నా కొన్ని కొన్ని సమయాల్లో ఆరోగ్య సమస్యలు క్రిటికల్‌గా మారి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. డెలివరీ సమయంలో బిపి నియంత్రణలో లేకుంటే ప్రమాదాలు సంభవిస్తాయి. 9 నెలలు నిండిన తరువాత కూడా డెలివరీ కాలేని పరిస్థితి ఉంటే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉంటాయి. గర్భంలో పిండం అడ్డం తిరిగిన ప్రమాదం సంభవి ంచవచ్చు. సాధారణ డెలివరీ కాకుండా అసాధారణ డెలివరీ అయినప్పుడు ప్రమాదాలు సంభవించవచ్చు. ఆసుపత్రులకు రాకుండా ఇళ్ల వద్దనే మార్గ మధ్యంలో జరిగే డెలివరీల సమయంలో ప్రమాదాలు సంభవించవచ్చు.

జెఇఇ మెయిన్స్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులతో డీన్‌లు సరళ , బాలాజీ

జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో శ్రీ చైతన్య విజయభేరి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాలలో కర్నూలు శ్రీచైతన్య విద్యార్థులు ఆలిండియా స్థాయిలో మంచి ర్యాంకులు సాధించారు. వారిలో జె.అక్షయ రావ్ ఆలిండియా స్థాయిలో 2887వ ర్యాంకు, బి. జయసాయి 7273వ ర్యాంకు మరియు పి.మనస్విని 8094వ ర్యాంకులు సాధించారు. దేశంలో ఇంజనీరింగులో ప్రతిష్టాత్మకమైన ఎన్ఐటి, ఐఐఐటి, జిఎఫ్‌టిఐ లాంటి విద్యాసంస్థలలో చాలా మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని తెలిపారు. శ్రీచైతన్య కళాశాలలో ఆదివారం జరిగిన అభినందన సభలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను శ్రీ చైతన్య కళాశాళల ఎజిఎం మురళీకృష్ణ, డీన్ సరళ , డీన్ బాలాజీ అభినందించారు. ఇటీవల విడుదలైన నీట్ ఫలితాలలో కూడా మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులు దేశంలోని వివిధ మెడికల్ కాలేజీలలో చేరడానికి అర్హత సాధించారని తెలిపారు.

మెడికవర్‌లో చిన్నపిల్లల ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

చిన్నపిల్లలకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలపై ఇండియా ఆకాడమీ ఆఫ్ పీడియాట్రిక్ ఆధ్వర్యంలోఆదివారం కర్నూలు మెడికవర్ హాస్పిటల్‌లో వైద్యులకు, నర్సులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇవాళ మెడికోవర్ హాస్పిటల్ వారు ఐఎపి(ఇండియా అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్) ఆధ్వర్యంలో ఎన్ఆర్‌పి (నియోనాటిల్ రెసుషియేషన్ ప్రోగ్రామ్) శిశువులను పునరుజ్జీవింపజేసే సూత్రాలు మరియు సాంకేతికతలో ఆరోగ్య సంరక్షణ నిపుణులకు శిక్షణనిచ్చేందుకు రూపొందించిన విద్యా కార్యక్రమం, దాని ఉద్దేశం, శిశువు ఊపిరి పీల్చుకోవడం ప్రారంభించి గులాబీ రంగులోకి మారినట్లయితే గుండె చప్పుడు వరకు పురిటి పిల్లలు గులాబీ రంగులోకి మారే వరకు ఈ ప్రక్రియ కొనసాగించాలి. వాటి ఆవశ్యకతను గురించి నర్సులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. రాజేష్ స్టేట్ శిక్షకులు డాక్టర్ దశరథ రామయ్య, డాక్టర్ సుధాకర్ నాయక్ , హాస్పిటల్ క్లస్టర్ హెడ్ డాక్టర్ మహేశ్వర్ రెడ్డి , సెంటర్ హెడ్ నీలా రెడ్డి, పీడియాట్రిక్ నియోనాటాలోజిస్ట్ డాక్టర్ సింధూర,పీడియాట్రిషన్స్ డాక్టర్ సంధ్య, డాక్టర్ మురార్జీ , నర్సింగ్ సూపరింటెండెంట్ సునీత , ఈ కారిక్రమంలో పాల్గొన్నారు.

జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో నారాయణ హవా

జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో ర్యాంకు సాధించిన విద్యార్థులతో కోర్ డీన్ లింగేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

దేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటీల్లో బిటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన జెఇఇ అడ్వాన్స్‌డ్ 2023 పరీక్ష ఫలితాలను జాతీయ పరీక్షల మండలి(ఎన్‌టిఎ) ఆదివారం విడుదల చేసింది. మరోసారి కర్నూలు నారాయణ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించే జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాల్లోనూ ప్రతిభ కనబరచి టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా ఈద్గా దగ్గర నారాయణ కళాశాలలో అభినందన సభలో నారాయణ విద్యా సంస్థల కోర్ డీన్ పి. లింగేశ్వరరెడ్డి విద్యార్థులను అభినందించారు. అనంతరం ఫలితాలను వివరించారు. వివిధ క్యాటగిరిలో ఎస్.తరుణ్ 46 ర్యాంకు, కె. రాఘవేంద్ర రెడ్డి 98 , ఒ.రోహిత్ కార్తీక్ 133 , బి.భానుప్రియ 472 , కె.భావేష్ 619, ఎ. అనుగ్య 711, పిఎస్. సూర్య తేజ 869, కె. జయరుష 937 , ఎ. వినయ్ 1109 , జె. పవన్ కుమార్ రెడ్డి 1519 ర్యాంకులు వచ్చాయి. 100 లోపు ఇద్దరు, 1000 లోపు 8 మంది, 2,000 లోపు 10 మంది, 3,000 లోపు 17 మంది, 5,000 లోపు 32 మందికి ర్యాంకులు వచ్చాయి. కర్నూలు నారాయణ కళాశాల నుండి ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో ఎ. అనుగ్య 5759 ర్యాంకు, జె.పవన్ కుమార్‌రెడ్డి 11022, కె.సుధీర్ కుమార్ 11601, బిజి. మనోజ్ కుమార్ 11656, ఎస్.రేవంత్ కుమార్ 13330 , బి. విశ్వనాథ్ 13912 , కె. సాయి శ్రేష్ఠ 14017 , ఎవి.సాయి శ్రీ సాహితీ 14091, కె.అబుబాకర్ సిద్దిక్ 15410, ఇ. హరిణి 16364 , పి. సంజయ్ డావిస్ 18835, బి. రిషింధర్ సింగ్ 19588 , పి. ఓబుల్ రెడ్డి 20041, పి.హరి హర మణికంఠ సాత్విక్ 20904, పిఎస్. సూర్య తేజ 23047 , ఆల్ ఇండియా ర్యాంకులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ విశ్వనాథ్ రెడ్డి, కె.వెంకటేశ్వర్లు ప్రన్సిపాల్స్ వేణుగోపాల్ రెడ్డి, సుజాత, విజయ మోహన్, జయరామి రెడ్డి, సూర్యకుమారి, సాంబశివారెడ్డి, కృష్ణారెడ్డి, దేవెందర్, ఖైరున్నీసా , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డాక్టర్ షేక్ అఫ్సా రహిమాన్‌కు అంతర్జాతీయ దంత వైద్య విశిష్ట పురస్కారం

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

సైనో డెంట్ సౌజన్యంతో నిర్వహించిన నెక్స్ట్ డెస్ జెస్- 2023 పురస్కారాల ఉత్సవంలో కర్నూలుకు చెందిన డాక్టర్ షేక్ అఫ్సా రహిమాన్ విజేతగా నిలిచారు. హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించిన ఈ వేడుకలో 'బెస్ట్ ఇంటర్న్ ఆఫ్ ది ఇయర్ 2023' అంతర్జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. డాక్టర్ షేక్ అఫ్సా రహ్మాన్ గుల్బర్గాలోని ఆల్బదర్ దంత వైద్య కళాశాల నుంచి డిగ్రీ పూర్తి చేసి ఇంటర్న్ గా సేవలను అందిస్తున్నారు. పొగాకు, మద్యపాన దుష్ఫలితాలు , నోటి పరిశుభ్రత అంశాలపై ఆమె పరిశోధనలు చేశారు. ఈ అంశాలపై 15 జాతీయ , అంతర్జాతీయ సదస్సులలో పరిశోధనా పత్రాలను సమర్పించి వాటిలో దాదాపు 10 వాటికి ఉత్తమ బహుమతులు అందుకున్నారు. వివిధ పత్రికలలో, పరిశోధనా గ్రంథాలలో ఐదు వ్యాసాలు ప్రచురించారు. కళాశాల ఆచార్యుల ప్రోత్సాహంతో 5 పరిశోధనా ప్రాజెక్టులు పూర్తీ చేసారు. రాజీవ్ గాంధీ వైద్య విశ్వవిద్యాలయంలో అనేక సబ్జెక్టు ర్యాంకును పొందినారు. కర్నూలు నగరంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ స్కూల్ , నారాయణ జూనియర్ కాలేజీలలో విద్యనభ్యసించారు. మానవాశక్తి స్వచ్ఛంద సంస్థ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీతో పాటు అనేక సామజిక సంస్థలతో కలసి సేవాకార్యక్రమాలలో పాల్గొంటూ ప్రశంసలను అందుకుంటున్నారు. ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్న ఆమెను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సయ్యద్ జాకావుల్లా , పరిశోధన పర్యవేక్షకులు డాక్టర్ సయ్యదా అర్షియా అరా, డాక్టర్ సయ్యదా లియాకత్ బంగి, తల్లితండ్రులు డాక్టర్ అఖ్తర్‌భాను , డాక్టర్ మన్సూర్ రహ్మాన్‌లు అభినందించారు.

ఎంఇఒ 1పోస్ట్‌లను కొనసాగించాలి : ఫ్యాప్టో

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రస్తుతం పని చేస్తున్న ఎంఇఒ 1 పోస్టులను యధాతథంగా కొనసాగించాలని ఫ్యాప్టో రాష్ట్ర కో చైర్మన్ ప్రకాష్ రావు , రాష్ట్ర ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు కె. సురేష్ కుమార్, హెచ్. తిమ్మన్న, జి .హృదయ రాజు, ఉమ్మడి కర్నూలు జిల్లా ఫ్యాప్టో చైర్మన్లు, సెక్రటరీ జనరల్ ఎస్. గోకారి, జి. తిమ్మప్ప మాధవ స్వామి డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ బి.రంగారెడ్డిని కలసి ఉమ్మడి కర్నూలు జిల్లా ఫ్యాప్టో తరపున వారు కలిసి వినతిపత్రం సమర్పించారు. అంతకుముందు జరిగిన కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ మంత్రి , ఉన్నతాధికారుల సమావేశంలో ఎంఇఒ 2 పోస్టులన్నీ జిల్లా పరిషత్ మేనేజ్మెంట్ వారికేనని ప్రస్తుతం ఉన్న ఎంఇఒ 1 పోస్టులను కదల్చకుండా యథాతదంగ ఉంచు తామని హామీ ఇచ్చారన్నారు. ఆ మేరకు ఎంఇఒ1పోస్టులను కదల్చ కుండా ఎంఇఒ 2 పోస్టులకు మాత్రమే కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరారు. ఈనెల 25న జరిగే సదస్సును జయ ప్రదం చేయాలని కోరారు. ఎస్‌టియు నుండి జనార్ధన్, యుటిఎఫ్ నుండి ఎల్లప్ప, రవికుమార్, నవీన్ పాటి, ఎపిటిఎఫ్ 257, రంగన్న రామచంద్ర, ఎపిటిఎఫ్ 1938 నుండి ఇస్మాయిల్ మరియానందం ఆప్టా నుండి సేవనాయక్ హెచ్ఎంఒ నుండి నారాయణ, డిటిఎఫ్ నుండి కృష్ణ బిటిఎ నుండి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు .

డిఇఒకు వినతిపత్రం ఇస్తున్న ఫ్యాప్టో నాయకులు

బ్యాగులు పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

ప్రాచీన యుద్ధ కళ సిలంబం

సమ్మర్ క్యాంపు ముగింపులో డాక్టర్ శంకర్‌శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

సిలంబం అనే క్రీడ ప్రాచీన యుద్ధ కళలలో ఒకటని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్‌శర్మ అన్నారు. కర్నూలు మున్సిపల్ హైస్కూలులో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, కర్నూలు జిల్లా సిలంబం అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సిలంబం సమ్మర్ కోచింగ్ క్యాంపు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిలంబం అంటే కర్రసాము లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వలన ఆత్మరక్షణతో పాటు ఆరోగ్యానికి కూడా ఎంతో అవసరమని అన్నారు. శరీరదృఢత్వం , మానసిక ఉల్లాసం పెంపొందించుకోవచ్చని సూచించారు. విద్యార్థులు చదువులో కూడా చురుకుగా ఉంటారని చెప్పారు. అనంతరం క్రీడాకారులకు బ్యాగులను పంపిణీ చేవారు. కార్యక్రమంలో సిలంబం శిక్షకుడు బి.రాఘవేంద్ర, మహవీర్, ఠాగూర్, సాయినాథ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భూమి పూజ అనంతరం ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే , ఎంపిపి

ఈద్గా ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు మండలం దిన్నెదేవరపాడు గ్రామ పంచాయతీ జగన్నాథ గట్టుపై ఉన్న మౌలాలి ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణానికి కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ ఎంపిపి వాసువెంకటేశ్వరమ్మ, వైసిపి నాయకులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ ప్రహరీగోడ నిర్మాణానికి ఎంపిపి నిధుల నుంచి రూ. 5లక్షలు మంజూరు చేశారు. నిర్మాణాన్ని నాణ్యవంతంగా వేగంగా పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు ప్రార్థనలు నిర్వహించారు.

ప్రాధాన్యత భవనాలు పూర్తయ్యేదెన్నడో..

- మధ్యలోనే నిలిచిన ఆర్‌బికె నిర్మాణాలు - పూర్తయిన ప్రారంభోత్సవానికి నోచుకోని సచివాలయాలు

ప్రజాశక్తి - చిప్పగిరి

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయ నిర్మాణాలు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలు త్వరగా పూర్తి కావాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇస్తున్నప్పటికీ కిందిస్థాయిలో అధికారుల అలసత్వం వహిస్తున్నారు. బిల్లులు సకాలంలో రాక నిర్మాణాలు పూర్తి కావడం లేదని సంబంధిత కాంట్రాక్టు దారులు, ప్రజలు పేర్కొంటున్నారు. చిప్పగిరి మండలంలో 9 సచివాలయ నిర్మాణాలు, 9 రైతు భరోసా కేంద్రాలు నిర్మించుటకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దౌల్తాపురం గ్రామంలో మాత్రమే ఇప్పటిదాకా సచివాలయ నిర్మాణం పూర్తయి కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ప్రారంభోత్సవం నిర్వహించారు. పూర్తయిన వాటిలో మండల కేంద్రమైన చిప్పగిరి, నేమకల్లు, నగర డోన, ఏరూరు గ్రామాలలో నిర్మాణాలు పూర్తి అయ్యి కూడా ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదని ఆ గ్రామాలలో ఉన్న ప్రజలు తెలుపుతున్నారు. నిర్మాణాలు నిలబడిపోయిన వాటిలో రామదుర్గం, బెల్డోన, దేగల హాల్ గుమ్మనూరు గ్రామాలలో ఈ ఎనిమిది నెలల కాలంలో పూర్తి అవుతాయో లేదో అని అధికారులు చెప్పలేకపోతున్నారు. రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నట్టుగా ఉందని, ఎక్కడ కూడా నిర్మాణాలు పూర్తి అయ్యేటట్లు కనపడడం లేదని ఆయా గ్రామాలలో ఉన్న రైతులే తెలుపుతున్నారు. బిల్లులు సకాలంలో రానందువలన నిర్మాణాలు పూర్తి చేయలేకపోతున్నామని ఆయా నిర్మాణాల సంబంధిత కాంట్రాక్టు

నిర్మాణం మధ్యలో ఆగిపోయిన భవనం

దారులు తమ ఆవేదనను వెలుబుచుతున్నారు. కొన్ని గ్రామాలలో సరైన వసతులు నీటి వసతి బాత్రూం లెట్రిన్ లేని ప్రైవేటు భవనాలలో విధులు నిర్వహించలేక ఇబ్బందులు పడుతున్నామని సచివాలయ అధికారులు వాపోతున్నారు. మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేయించి, ప్రారంభోత్సవం నిర్వహించాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

కరపత్రాలు విడుదల చేసిన సిపిఎం నాయకులు

సర్దుబాటు ఛార్జీల విధానం రద్దు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆదోని

సర్దుబాటు, ట్రు అప్ ఛార్జీల విధానం రద్దు ఎత్తివేయాలని సిపిఎం సీనియర్ నాయకులు మహానంద రెడ్డి, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, నాయకులు గోపాల్, తిప్పన్న, వీరేష్, నాగరాజు, వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం పెరిగిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా చేపట్టే పోరాటాల కరప్రతాలను ఆ పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వేసవి వేడిమి ఒకవైపు, విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. ఈనెల విద్యుత్ బిల్లులు చూడగానే ప్రజలకు కరెంట్ షాక్ కొట్టినట్లయి ఒదన్నారు. కరెంటు బిల్లులే కాకుండా, ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్ చార్జీలు, విద్యుత్ సుంకం, సర్దుబాటు చార్జీలతో ప్రజలపై భారాలు మోపుతున్నా రన్నారు. అసలు కరెక్ట్ చార్జీల కంటే కొసరు చార్జీలు అధికమయ్యాయన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో జరుగు పోరాటాలలో భాగస్వాములు కావాలని వారు కోరారు.

ఇష్టపడి చదివితే లక్ష్యం సాధించొచ్చు

- రోహిణీ ఇన్ఫ్రా ఆవెన్యూస్ చైర్మన్ : కె లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

బహుమతులు అందిస్తున్న దృశ్యం

ఇష్టపడి చదివితే విద్యార్థులు ఎంతటి లక్ష్యాన్ని అయినా సాధించవచ్చు రోహిణీ ఇన్ఫ్రా ఆవెన్యూస్ చైర్మన్, బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కొంకతి లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం పట్టణంలోని కుర్ని కల్యాణ మండపంలో ఆధ్వర్యంలో రోహిణి ఇన్ఫ్రా ఆవెన్యూస్ ఆధ్వర్యంలో కుర్ని కల్యాణ మండపంలో ప్రతిభకు పట్టాభిషేకం కార్యక్రమం నిర్వహిం చారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఐఏఎస్‌కు ఎంపిక అయిన అంభిక జైన్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 2023 పది, ఇంటర్ ఫలితాల లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 95మంది విద్యార్థులకు రూ.5లక్షలు విలువజేసే నగదు ప్రోత్సాహకాలు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు రోహిణి ఇన్ఫ్రా అవెన్యూస్ వారు అందించే ప్రోత్సాహక నగదు బహుమతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థినులకు పట్టుదల, కృషి, ఏకాగ్రత, సంపాదిం చాలనే తపన ఉండాలన్నారు. ఒక నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు వెళ్లిన వారికి పేదరికం అడ్డురాదని, ప్రతి ఒక్కరు వారి బలహీనతలను అధిగమించా లన్నారు. ప్రతిరోజు న్యూస్ పేపర్ చదవడంతో పాటు ఇంగ్లీష్ కమ్యూని కేషన్ స్కిల్స్ పెంచుకోవాలన్నారు. పట్టణానికి చెందిన ఐఏఎస్‌కు ఎంపికైన అంబికా జైన్ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని, లక్ష్య సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమ ంలో వైష్ణవి డిగ్రీ జూనియర్ కళాశాలలో చైర్మన్ జిడి లింగప్ప, కౌన్సిలర్ కామర్తి నాగేశప్ప, ఎమ్మార్ శ్రీనివాసులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిసించిన మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి

పార్కుల అభివృద్ధికి చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలోని పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటు న్నామని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని నేషనల్ స్కూల్ ఎదురుగా ఉన్న పార్కును, ఎన్‌జిఓఎస్ కాలనీ చిల్డ్రన్స్ పార్కును సందర్శించి అక్కడ సదుపాయాలను పరిశీలిం చారు. మున్సిపల్ పంప్ హౌస్ పరిసరా ప్రాంతంలోని పెరిగిన మొక్కలు, చెట్ల కొమ్మలను తొలగించామన్నారు. ఎం రామయ్య స్కూల్‌లో పేరుకుపో యిన చెత్తను శుభ్రం చేయించామన్నారు. విరివిగా మొక్కలు పెంచి పచ్చదనం పెంపొందించి అహ్లాదకరంగా మారుస్తున్నామన్నారు. పట్టణంలోనే మున్సిపల్ పార్కుల్లోని సదుపాయాల కల్పనకు రూ. 5 లక్షలు చొప్పున

తెర్నేకల్‌లో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే

ప్రజాశక్తి - దేవనకొండ

సర్వేల్లో పాల్గొన్న ఆరోగ్య సిబ్బంది

మండలంలోని తెర్నేకల్ గ్రామంలో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఆదివారం వైద్య బృందం ప్రారంభించింది. గ్రామ సర్పంచి యం అరుణ్ కుమార్ పర్యవేక్షణలో సిగ్మా రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ ఏజెన్సీ అధ్వర్యంలో ముగ్గురు సభ్యుల బృందం గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తోపాటు వివిధ అంశాలపై క్షేత్ర స్థాయి కార్యచరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ నూకరాజు మాట్లా డుతూ జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఆరవ విడత నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వే అనంతరం నమోదు చేసిన నివేదికను ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్స్ ముంబైకు నివేదించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సర్వే సభ్యులు కె నూకరాజు ఎస్ దేముడు, ఏఎన్ఎం -1 సురేఖ, ఏ ఎన్ ఎం -2 నాగలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ -1 శ్రీవాణి, ఎంఎల్‌హెచ్‌పీ -2 హర్ష వర్ధన్, ఆశా వర్కర్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడిన నాయకులు

మెగా క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - ఆదోని

ఆర్యవైశ్య అఫీసియల్, ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత మెగా ఫర్టిలైటీ క్యాంపులను సద్వినియోగం చేసు కోవాలని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వంకదారు శ్రీనాథ్, మిరియాల శ్రీధర్ కోరారు. ఆదివారం ఆదోని పట్టణంలోని వారి కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జులై 2న ఉచిత మెగా ఫర్టిలైటీ క్యాంపు, జులై 24న మూడవ విడత ఉచిత కంటి ఆపరేషన్ మెగా క్యాంపులను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. కాకుబాల్ నాగేష్ ఖర్చు భరించి సౌజన్య కర్తగా ఉండి తన ద్రాతృత్వాన్ని చాటుకున్నారన్నారు. డాక్టర్ గంగాధర్ రావు మాట్లాడుతూ తమ హాస్పిటల్ సౌజన్యంతో త్వరలో ఉచిత కార్డియక్ క్యాంపు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశానికి సభ్యులు రఘు, రాంప్రసాద్, ఈరన్నశెట్టి, రంగా, డాక్టర్ రంజిత్,, బ్యాంకు మేనేజర్లు నరసింహ, శివరాం, మహిళా విభాగ్ అధ్యక్ష, కార్యదర్శులు సంగీత, మమతశ్రీ, సభ్యులు బింద, కవిత, యశోద, తులసి, కీర్తి, ముక్త, సుధా, పద్మ పాల్గొన్నారు.

రోడ్డు అధ్వానం

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు -పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - ఆదోని

కనీస, మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన పాలకులు,అధికారులు నిర్లక్ష్యం చేయడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసినప్పుడే ప్రగతి కనపడుతుందని పలువురు పేర్కొంటున్నారు. అభివృద్ధిని మరచి కేవలం సంక్షేమ పథకాల తోనే ప్రభుత్వం పరిమితం అవడం వల్ల ఆదోని పట్టణంలోని శివారు కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని విపక్ష పార్టీల నాయకులు చెబుతున్నారు. రోడ్డు అద్వాన్నం: ఆదోని పట్టణంలోని ఈ ఎస్ఐ ఆస్పత్రి రైల్వే గేటు నుండి రైల్వే గూడ్స్ షెడ్ వెళ్లే రోడ్డు అత్వానంగా మారింది. చిన్నపాటి వర్షం వచ్చిన నీరు నిలిచి ఆ ఆ రోడ్డంతా బురదమయమవుతోంది. ఆ సమయంలో అడుగు తీసి వేయలేని పరిస్థితి అని రోడ్డు గుండా వెళ్లేవారు చెబుతున్నారు. ఆ రోడ్డు వెంబడి సెయింట్ ఆంటోనీ హైస్కూల్‌కు వెళ్లే విద్యార్థులు క్రాంతి నగర్, రాజా సాహెబ్ నగర్ ప్రాంతాలకు వాసులు అటు వైపునే రాకపోకలు సాగిస్తున్నారు. రోడ్డు గుంతల మాయం ఉండడంతో బైకులు ఇతర వాహనాల్లో వచ్చేవారు ఎదుగు, దిగుడు వల్ల ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉందని వాపోతున్నారు. బురద ,గుంతలు కారణంగా వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి లారీలకు తప్పని ఇబ్బందులు రైల్వే గూడ్స్ షెడ్ నుండి పౌర సరఫరాల శాఖకు సంబంధించిన బియ్యము రైల్వే వ్యాగన్ల ద్వారా దిగుమతి అవుతున్నాయి. అక్కడినుండి లారీల ద్వారా గోదాములకు తరలిస్తున్నారు. అదేవిధంగా ఫర్టిలైజర్ బస్తాలు దిగుమతి అవుతున్నాయి అక్కడి నుండి లారీల ద్వారా తరలించే సమయంలో గుంతల్లో ఇరుక్కొని లారీలు ఆగిపోతున్న సందర్భా లు ఉన్నాయి. రోడ్డు గుంతల మయంగా ఉండడంతో లారీలు లోడుతో వెళ్లే సమయంలో ఇరుక్కుని నిలిచిపోతున్న ఘటనలు ఉన్నాయి. రోడ్డు పరిస్థితి అధ్వానంగా ఉందని కనీసం గుంతలు పూడ్చాలని మున్సిపల్, రైల్వే అధికారులను కోరిన పట్టించుకునే వారే లేరని చెబుతున్నారు. రైల్వే శాఖ పరిధిలో ఉందని తాము రోడ్డు నిర్మించలేమని మున్సిపల్ అధికారులు తప్పించుకుంటున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డు బాగోగులు చూసుకో వాలని రైల్వే అధికారులు చెబుతూ కాలయాపన చేస్తున్నారు. రోడ్డు వెంబడి ముళ్ళపదలు విస్తరించుకోవడంతో ఎదురుగా వచ్చే

దుమ్ముతో నిండిన రోడ్డు

గుంతలు పడ్డ రోడ్డు

వాహనాలు కనపడక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని డ్రైవర్లు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు రోడ్డుకు పడ్డ గుంతలను గ్రావెల్‌తో పూడ్చాలని కోరుతున్నారు.

రోడ్డు దుమ్ముతో ఇబ్బందులు

మట్టి రోడ్డు కావడం వల్ల వాహనాల రాకపోకల వల్ల దుమ్ము ,దూళితో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. లారీలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. సమీపంలో ఉన్న ఇళ్లల్లోకి దుమ్ము దూళి రావడం వల్ల శ్వాస సంబంధమైన రుగ్మతలతో బాధపడుతున్నారు. అధికారులు సిమెంట్ రోడ్డు నిర్మించి దుమ్ముదూళి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని రాజా సాహెబ్ నగర్ వసూలు కోరుతున్నారు.

పత్తి పంటకు ఎర్ర తెగులు దెబ్బ

- పంటను గొర్రెలు మేపిన రైతు

ప్రజాశక్తి - గోనెగండ్ల

రైతు ఎస్ సుధాకర్

పత్తి పంటను మేస్తున్న గొర్రెలు

ముందస్తుగా కురిసిన వర్షాలతో ఆనందపడి బావులు, బోర్ల కింద, ఎర్ర నేలల్లో వర్షాధారంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రైతులు పత్తి పంటను సాగు చేశారు. అయితే పత్తి పంట మొలకెత్తిన తర్వాత వర్షాలు కురవపోగా.. ఉష్ణోగ్రతలు ఎక్కువ కావడంతో ఎర్ర తెగులుసోకి మొక్కలు ఎర్రగామారి ఎండి చనిపోతున్నాయి. దీంతో రైతులు తిరిగి విత్తనాలు నాటుకున్నప్పటికీ పంట మొలకెత్తిన తర్వాత తిరిగి ఎర్ర తెగులు బారిన పడి మొక్కలు చనిపోతున్నాయి. దీంతో రైతులు చేసేదేమి లేక కొందరు పంటను దున్ని ఇతర పంటలు సాగుకు సిద్ధమవుతుండగా.. మరికొందు పంటను జీవాలు మేపడానికి ఇస్తున్నారు. గోనెగండ్ల మండల పరిధిలోని గంజిహళ్లి గ్రామంలో ఎస్ సుధాకర్ అనే రైతు నాలుగెకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని పత్తి పంటను సాగు చేశాడు. విత్తనాలు మొలకెత్తిన తర్వాత ఎర్ర తెగులు సోకి మొక్కలు ఎండి పోయి చనిపోతున్నాయి. తిరిగి ఎన్నిసార్లు నాటుకున్నప్పటికీ తెగులు నియంత్రణలోకి రాక ఆ రైతు ఆదివారం నాలుగు ఎకరాల పత్తి పంటను గొర్రెలకు మేపుగా వదిలేశాడు. సుమారు 50 వేల రూపాయల పెట్టుబడి పెట్టి నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేశాడు.

గ్రామాల్లో మట్టి ఎద్దుల పండుగ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మట్టెద్దులకు పూజలు చేస్తున్న పిల్లలు

మండలం పరిధిలో పలు గ్రామాల్లో అమావాస్య వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి చిన్నారులు వీధిలో ఏర్పాటు చేసిన మట్టి ఎద్దులను కొనుగోలు చేసి ఎద్దులకు ముస్తాబు చేశారు. అమావాస్య సందర్భంగా పలు దేవాలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. సాయంకాలం వేళలో చిన్నారులు ఎద్దులనుతీసుకొని డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగ వచ్చి పలు దేవాలయాల్లో ఉన్న స్వామివార్లకు పూజలు నిర్వహించారు. చిన్నారులు పరుగు పందెం పోటీలు నిర్వహించారు.

పరుగు పందెంలో సిపిఎం గణేష్ గౌడ్

పరుగు పందెంలో వరుసగా మూడేళ్లు విజేతగా సిపిఎం గణేష్ గౌడ్

పెద్దకడబూరు: కల్లుకుంట గ్రామంలో పెద్దకడబూరు టు కల్లుకుంట గ్రామం వరకు మొంటెద్దుల అమాస సందర్భంగా పరుగు పందాలు నిర్వహించారు. ఈ పోటీల్లో సిపిఎం గణేష్ గౌడ్ విజేతగా నిలిచాడు. 2021, 22, 23 సంవత్సరాల్లో గణేష్ గౌడ్ మూడు సంవత్సరాలు ఏకాదాటిగా పరుగు పందెంలో ముందు స్థానంలో నిలుస్తున్నాడు. విజయం వారితోపాటు తదితరి స్నేహితుల బందం కూడా పాల్గొంది. గణేష్‌ను పలువురు అభినందించారు.

అశేష జన సమూహం మధ్య రథోత్సవం లాగుతున్న భక్తులు

వైభవంగా శ్రీశైలం తాత రథోత్సవం

ప్రజాశక్తి - ఆస్పరి

మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో వెలసిన శ్రీశైలం తాత 12వ ఆరాధన ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం తాత ఉత్సవ విగ్రహాన్ని రథోత్సవంలో కూర్చోబెట్టి అశేష జన సమూహం మధ్య రథోత్సవాన్ని లాగారు. రథోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు చుట్టుపక్కల గ్రామాల అధిక సంఖ్యలో వచ్చారు. రాత్రి భజన పోటీలను నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆరాధన ఉత్సవాలకు వచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, కృష్ణమూర్తి,చిన్నయప్ప, రంగస్వామి,పూజారి రవిస్వామి,సర్పంచ్ శ్యామల, ఎంపీటీసీలు వీణారెడ్డి, లక్ష్మీదేవమ్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నిండిపోయిన మురుగుకాలువ

ప్రజాశక్తి - పెద్దకడబూరు

మండల కేంద్రమైన పెద్దకడబూరులో బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న మురుగు కాలువలు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయి మురుగు నీరు రోడ్డుపై పారుతున్నాయి. దీంతో రహదారిపై వెళ్లే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. అదే కాలువలో తాగునీటి పైపులను ఉండడంతో నీరు కూడా కలుషితమవుతుందని ప్రజలు వాపోతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మురుగుతో నిండిన రోడ్డు

పిఎం కిసాన్‌కు ఇకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలో 700 మంది రైతులు పీఎం కిసాన్ కింద ఈ కేవైసీ నమోదు కాలేదని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో వాలంటీర్ గ్రూపులో సంబంధిత రైతుల పేర్లు పెట్టామని ఈ కేవైసీ చేయించుకొని రైతులు వెంటనే చేయించుకోవాలని అలా చేయించుకోకపోతే రూ. 2000 బ్యాంకు ఖాతాలో జమ కావని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేరుశనగ విత్తనాలు కావాల్సిన రైతులు ఆర్‌బికెల్లో నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఎరువుల దుకాణా దారులు ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరలకు అమ్మితే లైసెన్స్ రద్దుచేసి కేసు బనాయిస్తామన్నారు. రైతులు వర్షాలు వచ్చేంతవరకు విత్తనాలను వేయకూడదన్నారు.

పెద్దకడబూరు ఎంఇఒ -2గా రామ్మూర్తి

ప్రజాశక్తి -పెద్దకడబూరు

మండలంలోని జడ్పిహెచ్ హై స్కూల్ నందు విద్యాధికారి రామ్మూర్తి పదోన్నతి ద్వారా ఆదివారం ఎంపికయ్యారు. పెద్దకడబూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న రామ్మూర్తి పదోన్నతితో పెద్దకడబూరు ఎంఇఒ-2గా ఎంపికయ్యారు. రామ్మూర్తికి పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి - చిప్పగిరి

మండల కేంద్రమైన చిప్పగిరి, సీయోను ప్రార్థన మందిరంలో, ఫాదర్స్ డే వేడుకలను ఆదివారం సీయోను సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘ కాపరి టి. రాజు కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించారు.

ఉద్యోగులందరికీ సమన్యాయం

- ఎంపిపి దంపతులు జూటూరు హేమలత మారయ్య

ప్రజాశక్తి - చిప్పగిరి

మాట్లాడుతున్న ఎంపీపీ జూటూరు హేమలత మారయ్య

వైసీపీ ప్రభుత్వంలో, ఉద్యోగులందరికీ సమన్యాయం జరుగుతుందని ఎంపీపీ దంపతులు జూటూరు హేమలత, మారయ్యలు పేర్కొన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉద్యోగులకు, ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తున్నారన్నారు. మంత్రి గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో చిప్పగిరి మండల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఆదోని ఎంఇఒ-2గా పి.శ్రీనివాసులు

ప్రజాశక్తి - ఆదోని రూరల్

ఆదోని మండల విద్యాధికారి-2గా పి.శ్రీనివాసులకు పదోన్నతి ద్వారా ఆదివారం ఎంపికయ్యారు. మండగిరి ఆర్జీ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న రామమూర్తి పదోన్నతి ద్వారా ఆదోని ఎంఈఓ-2గా ఎంపికయ్యారు. గతంలో పెద్ద హరివాణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి బదిలీపై ఆర్జీ నగర్ జిల్లా పరిషత్తుకు ఉన్నత పాఠశాలకు బదిలీ కాగా,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎంఈఓ-2 ఎంపిక చేయడంలో సీనియార్టీ ద్వారా పి. శ్రీనివాసులకుకు లభించిందని పలువురు ఉపాధ్యాయులు తెలిపారు.పి.శ్రీనివాసులకు పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - మంత్రాలయం

కర్నాటక రాష్ట్రంలోని మాన్వికి అక్రమంగా లారీలో తరలిస్తున్న 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం సంచులను స్వాధీనం చేసుకున్నట్లు మాధవరం ఎస్ఐ కిరణ్ బాబు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు ఇంఛార్జి ఆర్ఐ ఆనంద్, తలారి నరసింహులు, మాధవరం చెక్ పోస్ట్ సెబ్ అధికారులు సిఐ శ్రీరాములు, హెడ్ కానిస్టేబుల్ సంజీవ, మాధవరం పోలీస్ స్టేషన్ సిబ్బంది పట్టుకొని, పంచనామా నిర్వహించామన్నారు. నిందితులను అరెస్ట్ చేసి,లారీని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వాల్మీకి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి - ఆదోని

2022-23 విద్యా సంవత్సరం పది ఫలితాల్లో ప్రతిభ కనబరచిన ఆదోని, ఆలూరు, మంత్రాలయం నియోజకవర్గాల వాల్మీకి విద్యార్థులకు శ్రీమహర్షి వాల్మీకి ప్రతిభా పురస్కారాలను డివిజన్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. ఆదోని పట్టణంలోని వాగ్దేవి పాఠశాల వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఎంఈఓ శివ రాములు, హెచ్ఎం శ్రీనివాసులు, ఈఎస్ఐ డాక్టర్ కెఆర్ స్వామి చేతుల మీదుగా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని కష్టపడి అంకిత భావం తో చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఇంతటితోనే ఆగకుండా ఉన్నత చదువులు చదివి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని, ఆలూరు, మంత్రాలయం నియోజకవర్గాలకు చెందిన వాల్మీకి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నరసయ్య, రమేష్ నాయుడు, సీనియర్ జర్నలిస్టులు ఆంజనేయులు, వెంకన్న, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

సోమవారం 19 జూన్ 2023

5

నంద్యాల

ప్రభుత్వ భూములు కబ్జా

- ఎస్.దత్తాపురంలో 90 ఎకరాలు మాయం
- ప్రయివేటు భూములనూ వదలని అధికార పార్టీ నేతలు
- బాధితుల ఫిర్యాదులను పట్టించుకోని తహశీల్దార్
- కలెక్టర్ స్వయంగా ఆదేశాలిచ్చినా స్పందన శూన్యం

సర్వే నంబర్ 70లో ఆక్రమణకు గురైన పట్టా భూమి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అధికార పార్టీకి చెందిన చోటా మోటా నాయకులు, ప్రజాప్రతినిధులు కనపడిన ప్రభుత్వ భూములన్నింటినీ కబ్జా చేస్తున్నారు. ప్రభుత్వ భూముల పక్కనే రిజిస్టర్ భూములనూ వదలకుండా ఆక్రమణ చేస్తున్నారు. కంచె చేను మేసే అన్న చందంగా రెవిన్యూ అధికారులు కాసులకు కక్కుర్తి పడి అధికార పార్టీ నాయకులకు ప్రభుత్వ భూములను కట్టబెట్టిన వైనం సంజామల మండలం ఎస్.దత్తాపురం గ్రామంలో వెలుగులోకి వచ్చింది. చాగలమర్రి మండలం శెట్టివీడు గ్రామ భూ సంఘటన మరువక ముందే మరో భూ కబ్జా బయట పడింది. ప్రభుత్వ భూములతో పాటు రిజిస్టర్ భూములు కూడా ఆక్రమణకు గురి కావడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. తహసీల్దార్‌లకు ముడుపులు అప్పగిస్తే చాలు తిమ్మిని బమ్మిని చేసి ఆన్‌లైన్‌లో క్షణాల మీద వారి పేర్లు ఆన్‌లైన్ ఎక్కించి పట్టాదార్ పాసు పుస్తకాలు తయారు చేసి ఇస్తున్నారు.

సంజామల మండలం ఎస్.దత్తాపురం గ్రామంలో 90 ఎకరాల ప్రభుత్వ భూములతో పాటు, ఎస్ఆర్‌బిసి కాలువకు మట్టి కోసం సేకరించి, ప్రభుత్వం అవార్డు ప్రకటించిన 68/2, 70/2, 75/-1, 84/1, 84/3 సర్వే నంబర్‌లలో ఉన్న 18.06 ఎకరాల భూమిని పేరుసోముల గ్రామంలోని అధికార పార్టీకి చెందిన ఒకే కుటుంబంలోని డి.వి.రమేష్ బాబు, డి. చిన్నబాబు, డి.భరత్ బాబులు ఆక్రమించుకున్నారు. సర్వే నంబర్‌లు 68, 70, 68/2, 70/2లకు సంబంధించి భూముల ఆన్‌లైన్ ఖాతాలపై సమాచార హక్కు చట్టం కింద సమాచారం తీసుకోగా మొత్తం 16 ఎకరాలు భూములతో పాటు ప్రభుత్వ, మిగులు భూములు 90 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు బయటపడింది. రెవిన్యూ అధికారులకు ముడుపులు ముట్టజెప్పి 219, 221, 222, 126, 139, 311, 305 ఖాతా నంబర్ల పేరుతో ప్రభుత్వ భూములతో పాటు, ఎస్ఆర్బిసికి చెందిన 18.06 ఎకరాల భూములను, రిజిస్టర్ అయిన 68, 70 సర్వే నంబర్లలోని భూములను కూడా ఆన్‌లైన్ చేయించుకున్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు పొంది, ఆ భూములను కౌలుకు ఇచ్చి అనుభవిస్తూ ప్రభుత్వం నుండి వస్తున్న సబ్సిడీలు, పంట రుణాలను, వైఎస్ఆర్ రైతు భరోసా పథకం లబ్ధి పొందుతున్నారు. కోట్లలో ప్రభుత్వ ఆదాయాన్ని దోచుకుంటున్నారు.

సర్వే నంబర్ 70లో ఒరిజినల్‌గా షేక్ సుభాన్‌కు 4.5 ఎకరాలు, ఉశేన్‌బీకి 5.5 ఎకరాలు, షేక్ మహమ్మద్ సాహెబ్‌కు 3 ఎకరాలు భూమి పట్టా రిజిష్టర్ అయి ఉంది. అయితే వీరి భూములను కూడా రమేష్ బాబు, చిన్న బాబు కుటుంబ సభ్యులు అన్యాక్రాంతం చేసి అనుభవిస్తున్నారు. ఈ విషయంపై అడగడానికి వెళ్లిన బాధితులు షేక్ సుభాన్, కే.ఉసేన్‌బీ, షేక్.మహమ్మద్ సాహెబ్‌లను వారు బెదిరింపులకు గురి చేస్తూ దాడులు చేయిస్తున్నట్లు తెలిసింది. న్యాయం చేయాలని తహసీల్దార్‌ను అడిగితే స్పందించడం లేదని, ఏకంగా నాలుగు సార్లు జిల్లా కేంద్రంలో స్పందనలో బాధితులు అర్జీలు ఇచ్చారు. ఆర్ఓఆర్ చేసి వెంటనే బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత తహసీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించినా స్పందన కరువైంది. కలెక్టర్ ఆదేశాలనే తహసీల్దార్‌లు భేఖాతారు చేస్తుండడం గమనార్హం. జిల్లా కలెక్టర్ భూ కబ్జాలపై కమిటీని వేసి నిజానిజాలు తేల్చి న్యాయం చేయాలని బాధితులు, ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆక్రమణ భూములను స్వాధీనం చేసుకుని నిరుపేదలకు పంచాలి

కొంతమంది అధికార పార్టీకి చెందిన నాయకులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవడం పరిపాటిగా మారింది. సంజామల మండలం ఎస్.దత్తాపురంలో ఆక్రమణకు గురైన 90 ఎకరాల భూములను అధికారులు స్వాధీనం చేసుకోవాలి. వాటిని నిరుపేదలకు పంపిణీ చేయాలి. ఎస్ఆర్‌బిసికి చెందిన భూములను ఆక్రమించుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

టి.రమేష్ కుమార్, సిపిఎంజిల్లా కార్యదర్శి.

5.5 ఎకరాలు ఆక్రమించుకున్నారు

సర్వే నంబర్ 70లో నాకు చెందిన 5.5 ఎకరాలను ఆక్రమించుకున్నారు. న్యాయం చేయాలని అధికారులను అడిగితే స్పందించడం లేదు.

కె.ఉశేన్ బీ, బాధితురాలు.

న్యాయం చేయాలి

ఎస్.దత్తాపురం గ్రామంలోని సర్వే నంబర్ 70లో ముత్తాత, తాతల నుండి సంక్రమించిన భూమి నా పేరు మీద 4.5 ఎకరాలు రిజిస్టర్ పట్టా ఉంది. దాన్ని పట్టాదార్ పాస్ బుక్ ఇవ్వాలని తిరిగినా ఇవ్వలేదు. ఇప్పుడు నా భూమిని రమేష్ బాబు, చిన్న బాబు కుటుంబ సభ్యులు ఆక్రమించుకున్నారు. ఇతరులకు కౌలుకు ఇచ్చుకున్నారు. దానిపై అడిగితే ఎస్‌సి కులస్థులను పురమాయించి దాడి చేయిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలి.

షేక్ సుభాన్, భూ బాధితుడు.

పోలీసులకు చెప్పిన స్పందన లేదు

నా మూడు ఎకరాల భూమిని అధికార పార్టీకి చెందిన రమేష్ బాబు, చిన్న బాబులు ఆక్రమించుకున్నారు, రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన వారి వైపే ఉంటున్నారు. పోలీసులకు చెప్పినా స్పందించడం లేదు.. జిల్లా కలెక్టర్, ఎస్పీలు జోక్యం చేసుకొని న్యాయం చేయాలి.

షేక్. మహమ్మద్ సాహెబ్ బాధితుడు, పేరు సోముల.

పుట్టగొడుగుల్లా 'అకాడమీలు'

- నీట్, ఐఐటి పేరుతో నిర్వహణ - లక్షల్లో ఫీజుల వసూలు



ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఇప్పటి వరకూ పెద్ద పెద్ద నగరాల్లో ఉన్న అకాడమీలు ఇప్పుడు ఉమ్మడి కర్నూలు జిల్లాలోనూ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. నీట్, ఐఐటి లాంటి వివిధ పేర్లతో వాటి నిర్వహణ సాగుతోంది. లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ సామాన్య, మధ్యతరగతి విద్యార్థులను దోచుకుంటున్నాయి...

నీట్, ఐఐటి-జెఇఇ అకాడమీలు ఎప్పుడూ లేనంతగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈ ఏడాది ఏర్పాటయ్యాయి. ప్రతి ఏడాదీ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. కాలేజీలు ఉన్న వాటిలోనే కోచింగ్ ఇస్తున్న కళాశాలలు ఇప్పటకే ఉండగా కొత్తగా ప్రత్యేకంగా అకాడమీల పేరుతో సంస్థలు మొదలయ్యాయి. కర్నూలు నగరంలో చిన్న, పెద్ద ప్రయివేటు అకాడమీలన్నీ కలిపి పదికి పైనే ఏర్పాటయ్యాయి. వాటిలో అధికంగా నీట్‌కు సంబంధించిన అకాడమీలు ఉన్నాయి. అదే సంస్కృతి నంద్యాల, ఆదోని వంటి పట్టణాలకూ పాకింది. ప్రయివేటు జూనియర్ కళాశాలల్లోనే నీట్, ఐఐటి కోచింగ్ పేరుతో తరగతులను నడుపుతున్నారు. ఇలా నంద్యాలలో 5 కళాశాలల్లో, ఆదోనిలో 4 కళాశాలలో కోచింగ్‌ను నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా అకాడమీలు ఏర్పాటు చేసిన వాటిలో లక్షల్లో ఫీజులను వసూలు చేస్తున్నారు. కర్నూలు నగరంలోని అకాడమీల్లో లాంగ్‌టర్మ్ శిక్షణ పేరుతో లక్షన్నర నుంచి రెండున్నర లక్షల వరకూ ఫీజులను వసూలు చేస్తున్నారు. 40 రోజుల పాటు శిక్షణ ఇచ్చే షార్ట్‌టర్మ్ కోచింగ్ ఈ వేసవిలో నడిపారు. వాటి కోసం రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకూ ఫీజులను వసూలు చేశారు. వాటితో పాటు మెటీరియల్ కోసం అదనంగా ఫీజులు బాదుతున్నారు. రూ.12 వేల నుంచి రూ.15వేల వరకూ మెటీరియట్ ఫీజులను వసూలు చేస్తున్నారు. సాధారణంగా వివిధ పరీక్షలకు శిక్షణ ఇచ్చే కోచింగ్ సెంటర్లకు అనుమతులు అవసరం లేకపోయినా ప్రత్యేకంగా అకాడమీల పేరుతో ఏర్పాటు చేసిన సంస్థలు పలు అనుమతులను తీసుకోవాల్సి ఉంది. అయినా కొన్ని అకాడమీలు ఎలాంటి అనుమతి తీసుకోకుండా ఇష్టారాజ్యంగా తరగతులను నిర్వహిస్తున్నారు. సంస్థలో ఎంత మంది శిక్షణ పొందుతున్నారో తెలుపుతూ అధికారులకు లెక్కలు సమర్పించాల్సి ఉండగా అలాంటివి చాలా వాటిల్లో పాటించడం లేదు.

ప్రకటనలతో ఆకర్షిస్తూ...

కొత్తగా ఏర్పాటైన నీట్, జెఇఇ అకాడమీలు ప్రకటనలతో విద్యార్థులను ఆకర్షిస్తున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో పెద్ద పెద్ద హోర్డింగులు ఏర్పాటు చేసి విద్యార్థుల దృష్టి పడేలా చేస్తున్నారు. దాంతో పాటు పెద్ద పెద్ద సంస్థలు పిఆర్ఓలను నియమించుకుని విద్యార్థులను చేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ మధ్య తరగతి, సామాన్య కుటుంబాలకు చెందిన విద్యార్థులు సైతం ఆ అకాడమీల్లో చేరేలా ఆకర్షిస్తున్నారు. అధిక ఫీజుల మోత మోగిస్తున్నా వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాల్సిన అధికారులు ఆ మేరకు చర్యలు చేపట్టకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి.

తొలకరి వర్షంతో హర్షం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

బండి ఆత్మకూరు మండలంలో ఆదివారం తొలకరి వర్షం కురిసింది. సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పార్నపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ జలమయమైంది. సిపిఎం మండల కార్యదర్శి రత్నమయ్య పార్నపల్లి ఎస్సీ కాలనీలోని లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. జనవాసాల్లోకి వర్షపు నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇళ్లలో బియ్యం, ఇతర ఆహార వస్తువులు తడిసిపోయాయని బాధితులు వాపోయారు.

పార్నపల్లిలో జలమయమైన ఎస్సీ కాలనీ

బకాయిలు చెల్లించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - నంద్యాల

11వ పిఆర్‌సి బకాయిలు, డిఏ బకాయిలు మొత్తం రూ. 7382 కోట్లు ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో పివి.ప్రసాద్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నాగమణి హాజరై మాట్లాడారు. బకాయిలు మాత్రమే కాదు 2022 జనవరి నుంచి రావాల్సిన 3 విడతల డిఏ. బకాయిలు కూడా పెండింగ్‌లో వున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ లేదన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సుధాకర్ మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఫ్యాప్టోగా జులై నుంచి ఆగస్టు వరకు పోరాటాలకు శ్రీకారం చుట్టామని అన్నారు. సమావేశంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి, స్టేట్ కౌన్సిలర్ సుబ్బారెడ్డి, గౌరవాధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, సహాధ్యక్షుడు సత్య ప్రకాష్, మహిళా సహాధ్యక్షురాలు శాంతిప్రియ, జిల్లా కార్యదర్శులు రామ్ మోహన్, కిషోర్, బాల స్వామి, రామ కష్ణుడు, వెంకట ప్రభాకర్ రెడ్డి, అకడమిక్ విభాగం జిల్లా కన్వీనర్ ప్రతాప్, సోషియల్ మీడియా జిల్లా కన్వీనర్ అరవింద్, మండల నాయకులు గోపాల్, శ్రావణ్ కుమార్, రామకృష్ణ రెడ్డి, రమణ, మధు, రామ్ నాయక్, శేఖర్, శివ శంకర్ తదతరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి నాగమణి

శ్రీశైలంలో భక్తుల రద్దీ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకునేందుకు భక్తుల రద్దీ బాగా పెరిగింది. తెలుగు రాష్ట్రాల నుండి కాక కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ప్రత్యేక వాహనాల్లో శ్రీశైలం చేరుకొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానికి సుమారు రెండు గంటల సమయం పడుతుందని భక్తులు తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తెల్లవారుజామున 5 గంటలకు ఆలయ ద్వారాలు తెరిచి మహా మంగళహారతి అనంతరం దర్శనానికి అనుమతిని ఇచ్చారు. భక్తులు అడిగినన్ని ఇచ్చేందుకు లడ్డు ప్రసాదాలు అందు బాటులో ఉంచినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. క్షేత్ర పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి నిగా కెమెరాలతో కంట్రోల్ రూమ్‌లో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.

మల్లన్న సన్నిధిలో ఆదోని ఎమ్మెల్యే

శ్రీశైలం క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను కర్నూలు జిల్లా ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. దర్శనార్థమై ఆయన ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోగానే ఆలయ అధికారులు సంప్రదాయ పదంగా స్వాగతం పలికారు. ఆ తర్వాత స్వామి ప్రత్యేకంగా దర్శించుకున్నారు.

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న నాయకులు

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

ప్రజాశక్తి - నంద్యాల

జిల్లా వాసులను జెవివిలో సభ్యులుగా చేర్పించి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని జిల్లా జెవివి ప్రధాన కార్యదర్శి బి మాణిక్యం శెట్టి తెలిపారు. జెవివి జిల్లా కౌన్సిల్ సమావేశం భగత్ సింగ్ లైబ్రరీలో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ టి నాగరాజు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక అశాస్త్రీయ భావాలకు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడుతుందని అన్నారు. ఈ సందర్భంగా జెవివి సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెవివి నాయకులు గోపాల్, వెంకట రమణ, కాజా, పునీత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ జాతర

- పాల్గొన్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని మూడురాళ్ళపల్లె గ్రామంలో గంగమ్మ జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, వైసిపి నియోజకవర్గ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరులు వేడుకల్లో పాల్గొని గంగమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, ఎంపిపి వీరభద్రుడు, వైసిపి నాయకులు సుదర్శన్ రెడ్డి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, రమణ, మోహన్, టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, నాయకులు రామ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పులి చిన్న ఓబులరెడ్డి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ నరసింహ్మారెడ్డి, ఆదినారాయణ, నారాయణరెడ్డి, శేఖర్‌రెడ్డి, ఇండ్ల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

గ్రామాలు, భూములను కాపాడాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - మిడుతూరు

మల్లికార్జున రిజర్వాయర్ ప్రాజెక్టు నుండి ముంపు గ్రామాలను, రైతుల భూములను కాపాడాలని ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి సర్వేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఆదివారం స్థానిక చెన్నకేశవ స్వామి దేవాలయంలో రైతు సంఘం మండల కమిటీ సమావేశం బి రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లికార్జున రిజర్వాయర్ మిడుతూరు ఓర్వకల్లు మండలాల మధ్యన 16 టిఎంసిల సామర్థ్యంతో మల్లికార్జున రిజర్వాయర్‌ను చేపట్టాలని రూ. 1.55 కోట్లు సర్వే నిర్వహించేందుకు కేటాయించారని తెలిపారు. ప్రజల ఆమోదం లేకుండా ప్రభుత్వ నిర్ణయంతో ఈ రిజర్వాయర్ నిర్మాణం చేపడితే దేవనూరు, చింతలపల్లి, సున్నంపల్లి, గుడిపాడు, కాజీపేట, 49 బన్నూరు తదితర గ్రామాల పొలాలు దాదాపు 12 వేల ఎకరాల సారవంతమైన భూములు కోల్పోతారని, వీటికి తోడు గ్రామాలు కూడా ముంపునకు గురి అవుతాయని చెప్పారు. 2014 భూ సేకరణ చట్టాన్ని అమలు చేస్తామనడం రైతులను మోసం చేయడమేనన్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే సారవంతమైన భూములను, గ్రామాలను కోల్పోయే ప్రాజెక్టును చేపట్టవద్దని ఆ ప్రాంత రైతులు నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమానికి సిద్ధమవుతున్నారని, మద్దతుగా రైతు సంఘం ముందుండి రైతుల పక్షాన పోరాటం నిర్వహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు రామకృష్ణ, నాగరాజు, శేఖర్, రమణయ్య, డీలర్ వెంకటేశ్వర్లు, బోయ చంద్ర వెంకటస్వామి, దేవన్న, స్వాములు, బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - బనగానపల్లె రూరల్

బనగానపల్లె పట్టణానికి చెందిన జర్నలిస్టు, శ్రీ సాయినాథ మెడికల్ స్టోర్ యాజమాన్యం చంద్రశేఖర్ కొమ్మిరెడ్డి, రమాదేవి దంపతులు కుమారుడు సి.మంజునాథరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని బీసీ కాలనీ, పంచంపేట, కొండపేటలోని హరిజనవాడ పాఠశాలల్లో ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు పలకలు, నోటు పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు ఉచితంగా పంపిణీ చేయాలని హెచ్ఎంలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు ఉన్నంతలో ఆర్భాటాలకు పోకుండా ప్రతి సంవత్సరం ఏదో ఒక సేవ కార్యక్రమం చేస్తున్నానని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇలాగే ఇంకా మంచి కార్యక్రమాలు చేపడతామన్నారు. వృద్ధాశ్రమం నిర్వాహకులు మహేష్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భోజనాలు వడ్డిస్తున్న చంద్రశేఖర్ దంపతులు

తిరుగులేని ఫలితాలతో మళ్లీ

'ఎస్‌డిఆర్ ఆకాంక్ష' విద్యార్థుల ప్రభంజనం

- ర్యాంకులకు కేరాఫ్‌గా ఎస్‌డిఆర్ : చైర్మన్ కొండారెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జేఈఈ అడ్వాన్సు 2023 ఫలితాలలో ఎస్‌డిఆర్ ఆకాంక్ష జూనియర్ కళాశాల విద్యార్థులు తిరుగులేని ఫలితాలతో మళ్ళీ ప్రభంజనం సృష్టించారని ఆ విద్యాసంస్థల చైర్మన్ కొండారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మొన్న నీట్ ఫలితాల్లో ఎస్‌డిఆర్ ఆకాంక్ష జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ విహారం చేయగా అదే బాటలో నేడు జేఈఈ అడ్వాన్సు 2023 ఫలితాలలోనూ అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. రాబోయే కాలంలో ర్యాంకులకు కేరాఫ్ అడ్రస్ ఎస్‌డిఆర్ విద్యాసంస్థలు, విద్యార్థులు నిలుస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. జేఈఈ అడ్వాన్సు 2023 ఫలితాలల్లో ఎస్‌డిఆర్ ఆకాంక్ష జూనియర్ కాలేజీ విద్యార్థులు అద్భుతమైన విజయాన్ని అందుకున్నారని చెప్పారు. డి.యస్వీత అల్ ఇండియా 311 ర్యాంకు, డి వసంత్ కుమార్ 2396 ర్యాంకుతో ప్రభంజనం సృష్టించారని తెలిపారు. అందుకు కృషి చేసిన అధ్యాపకులను చైర్మన్ యస్.కొండారెడ్డి అభి నందించారు. ఈ సందర్భంగా అత్యధిక ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను చైర్మన్ కొండారెడ్డి అభినందించారు. ఇలాంటి అద్భుతమైన ఫలితాలను ప్రతి సంవత్సరం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అత్యధిక ర్యాంకులు సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ తమకు ఈ ఫలితాలు రావడానికి కారణం బోధించిన అధ్యాపకులు, అధ్యాపకేతర బృందమని తెలిపారు. అందుకు కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

జెఈఈలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఏఐటియుసి అనుబంధ భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్యదర్శి పులిరాజు డిమాండ్ చేశారు. ఆదివారం సున్నిపెంటలోని భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 20న జరగనున్న మహాధర్నాను జయప్రదం చేయాలన్నారు. రాష్ట్రంలో భవన నిర్మాణ రంగంలో 22 లక్షల మంది పని చేస్తున్నారని, గత ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇచ్చి, 11 రకాల సౌకర్యాలను లేబర్ ఆఫీసు ద్వారా అమలు చేసేవారన్నారు. ప్రస్తుత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎటువంటి సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

ఇంటింటికీ ఆరోగ్య సేవలు

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండలంలోని గ్రామాలలో ఆయా పిహెచ్సి పరిధిలో ఇంటింటికి ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ ఇనిస్టూట్ ఆఫ్ పాపులేషన్ ఆంధ్రప్రదేశ్ రీసెర్చ్ అధికారి ఉదయ్ కిరణ్ అన్నారు. ఆదివారం మండలంలోని ఆర్‌యస్ రంగాపురం పరిధిలో ఉన్న ఆర్ కొత్తపల్లే, బుక్కాపురం గ్రామాల్లో 6వ విడత జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే తనిఖీ కార్యక్రమం ఏఎన్ఎం రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. రీసెర్చ్ అధికారులు ఉదయ్ కిరణ్, రాజు ఈ సర్వేను నిర్వహించారు. హెల్త్ అసిస్టెంట్ రామాంజనేయులు, ఆశా వర్కర్ వరలక్ష్మి, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-డోన్

డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, గర్భవతులకు, బాలింతలకు రొట్టె, పప్పు, గుడ్డు పౌష్టికాహారాన్ని ఎల్ఐసి ఏజెంట్ రమణ ఆర్థిక సహాయంతో ప్రార్థన సమయం నిర్వాహకులు జాన.ప్రభాకర్ ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆదివారం దాతల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. రొట్టె, పప్పు, గుడ్డు తీసుకునే రోగులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య, ఫక్రుద్దీన్, అంజి, హోసన్న వృద్ధాశ్రమం సూపర్వైజర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని అందిస్తున్న ఎల్ఐసి ఏజెంట్ రమణ, జానప్రభాకర్

మృతి చెందిన రైతు

కోలుకోలేక రైతు మృతి

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండలం బానకచర్ల గ్రామానికి చెందిన రైతు హరి నాయక్ అప్పుల బాధ తాళలేక గత నెల 30న ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం మృతి చెందాడు. పాములపాడు ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల మేరకు... రైతు హరి నాయక్ తనకున్న అర ఎకరంతో పాటు 4 ఎకరాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తూ కుటుంబానికి పోషించుకుంటున్నాడు. గత నాలుగు సంవత్సరాలుగా పెట్టుబడుల కోసం, ఇంటి అవసరాల కోసం చేసిన అప్పులు సుమారు 10 లక్షల రూపాయలకు చేరుకున్నాయి. పంటలు సరిగా రాకపోవడంతో అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది గత నెల 30న తన పొలంలో పురుగు మందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం మృతి చెందాడు. రైతు భార్య శకుంతలబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - పగిడ్యాల

కడుపునొప్పి తాళలేక చంద్రకళ (23) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పగిడ్యాలలో ఆదివారం చోటుచేసుకుంది. ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున తెలిపిన వివరాల మేరకు.. పగిడ్యాలకి చెందిన చంద్రకళకు నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామానికి చెందిన కృష్ణంరాజుకు సంవత్సరం కింద వివాహమైంది. చంద్రకళకు అప్పుడప్పుడు కడుపునొప్పి వచ్చేదని, ఒక వారం క్రితం పుట్టినిల్లు పగిడ్యాలకి వచ్చింది. ఆదివారం కడుపునొప్పి అధికం కావడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పగిడ్యాల తహశీల్దార్ భారతి మృతదేహాన్ని సందర్శించి దగ్గరుండి పంచనామా చేయించారు. మృతురాలు తల్లి లీలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎస్‌సి జాబితా కోసం పోరాటం

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

రజకులను ఎస్‌సి జాబితాలో చేర్చేవరకూ పోరాడుతామని ఎపి రజక ఎస్సీ సాధన చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు నందవరం శ్రీనివాసులు తెలిపారు. స్థానిక దేవనగర్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు దండు వీరయ్య మాదిగ మాతృమూర్తిని పరామర్శించేందుకు ఆదివారం నంద్యాలకు విచ్చేసిన మందక్రిష్ణ మాదిగను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రజకుల సమస్యలపై ఆయనతో చర్చించారు. రజక ఉద్యమంలో ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడూ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కోలా కళ్యాణ్ మాదిగ, బాయికాటి బెనర్జీ మాదిగ, జిల్లా నాయకులు కోటేష్ మాదిగ, రవి కిరణ్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

దర్గా నిర్మాణం విషయంలో ఘర్షణ

- ఐదుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని చిన్న కంబలూరు గ్రామంలో దర్గా నిర్మాణ విషయంలో ఆదివారం ఇరు గ్రూపుల మధ్య ఘర్షణ జరిగింది. ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు.. గ్రామంలో ఉన్న దర్గా దగ్గర నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ పనులకు సంబంధించి మాట మాట పెరిగి ఇరు గ్రూపుల వారు కట్టెలు, రాళ్లతో దాడి చేసుకున్నారు. గాయపడిన వారిని 108లో నంద్యాల, ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

ప్రజాశక్తి - అవుకు

అవుకు పోలీస్ స్టేషన్లో అవుకు, మెట్టుపల్లె, రామాపురం చెర్లోపల్లె గ్రామాలకు చెందిన రౌడీ షీటర్లకు, సారా తయారీదారులకు ఎస్ఐ నరేంద్ర ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలు, సారా అమ్మకం చేపట్టినా, దొంగతనాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

టిడిపి కార్యకర్త మృతి

ప్రజాశక్తి - బేతంచెర్ల

మండలంలోని గోరుమానుకొండ గ్రామంలో టిడిపి కార్యకర్త గుద్దేటి చిరంజీవి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. చిరంజీవి మృతి పార్టీకి తీరని లోటని మండల కన్వీనర్ ఉన్నం ఎల్లా నాగయ్య, డోన్ నియోజకవర్గ యువ నాయకులు గౌతమ్ కుమార్ రెడ్డి అన్నారు. అలాగే టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, కాకర్ల తిరుమలేష్ చౌదరి, బుగ్గనపల్లి రమేష్, రవీంద్ర నాయక్, రామ్మూర్తిలు చిరంజీవి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

మితిమీరుతున్న భూ బకాసురులు

- సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ

ప్రజాశక్తి - డోన్

డోన్ పట్టణంలో భూబకాసురుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యుడు కె రంగనాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డోన్ పట్టణ ఆర్అండ్‌బి రోడ్డు పక్కన సర్వే 270, 272, 273లోని భూమిలో సాయిబాబా గుడి నిర్మాణం ఏర్పాటు చేస్తున్నారని, గుడి కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తున్న వారు రాజకీయ నైపుణ్యం, ఎమ్మెల్యే స్థాయి వ్యక్తులుగా ఉన్నారని అన్నారు. గుడి నిర్మాణాన్ని సరైన స్థలంలో నిర్మించడం లేదన్నారు. పేదలు నివాసం ఉంటున్న వీధిలో ఐఎఫ్‌టియు కార్మికుల భవనం నిర్మాణం చేయాలని మే 1న తాము జెండా ఎగురవేసి బేస్‌మట్టం వేయగా గుడి కమిటీ సభ్యులు అక్రమంగా తొలగించారని తెలిపారు. గుడికి ఎటువంటి ఆధారాలు లేకున్నా ఈ భూమి తమదని ఎలా అంటారని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణం చేపడుతుంటే ఆర్ అండ్ బి నేషనల్ హైవే అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. డోన్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి రాష్ట్ర మంత్రిగా ఉంటున్న ఏరియాలో ఇలాంటి గుడుల పేర్లతో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలని కోరారు. ఇకపై డోన్ పట్టణంలో ఎక్కడ భూ అక్రమాలు జరిగినా తాము ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామన్నారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు దొరపల్లి రాజు, పిడిఎస్‌యు కార్యదర్శి పవన్, ఐఎఫ్టియు నాయకులు చంటి, శివన్న, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కె.రంగ నాయకులు

కానరాని రుతుపవనాలు

- ఖరీఫ్ వెనుకబాటయ్యే ప్రమాదం
- బోరు బావుల కింద ముందస్తుగా పంటలు
- తగ్గని ఎండ, వడగాలులు

ప్రజాశక్తి - పాములపాడు

ఈ ఏడాది జూన్ నెల మధ్యలోకి వచ్చినా రుతు పవనాల జాడే కనిపించడం లేదు. ఇలాగే కొనసాగితే ఖరీఫ్ వెనకపడే అవకాశం ఉంది. పాములపాడు మండలంలో ఈ సంవత్సరం ఖరీఫ్ సాగుకు రైతులు పొలాలను సిద్ధం చేసి ఉంచారు. రుతుపవనాలు రాకపోవడం, ఎండల తీవ్రత, వడగాలులు వీస్తున్న పరిస్థితి ఉండడంతో ఖరీఫ్ సిద్ధమైన రైతన్నలు సందిగ్ధంలో ఉన్న పరిస్థితి ఉంది.

పాములపాడు మండల పరిధిలో దాదాపు 18,750 ఎకరాలు సాధారణ సాగు విస్తీర్ణం. వివిధ పంటలను సాగు చేస్తారు. ఈ సంవత్సరం ఏప్రిల్, మే నెలలో వర్షాలు పడడంతో దాదాపు 500 ఎకరాల దాకా రైతులు ముందస్తుగా బోరు బావుల కింద మొక్కజొన్న పంటను సాగు చేశారు. మిగతా రైతులు అంతా ఖరీఫ్‌కు సిద్ధంగా ఉన్నారు. ఈ తరుణంలో జూన్ 15వ తారీకు వచ్చినప్పటికీ రుతుపవనాలు రాక వర్షం పడకపోవడంతో రైతన్న ఎదురు చూస్తున్న పరిస్థితి ఉంది. అన్ని సిద్ధం చేసుకుని ఉన్నప్పటికిని వరుణుడు రాకపోవడంతో రైతన్న సందిగ్ధంలో పడ్డాడు. మరోపక్క ముందస్తుగా బోరు బావుల కింద వేసిన పంటలకు నీళ్ళ పెడుతున్న పరిస్థితి ఉంది. వర్షాలు వస్తాయనే ఆశతో బోరు బావుల్లో ఉన్న కొదిదపాటి నీళ్లతో పంటలు వేసిన రైతులు ప్రస్తుత ఎండలకు నీరు అడుగంటడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. కొందరు రైతులు పంటలను దున్నివేసిన పరిస్థితి ఉంది. దాదాపు 50 శాతం రైతులు పంటలను దున్నేశారు. జూన్ మొదటి వారంలో రావాల్సిన రుతుపవనాలు నేటికీ రాకపోవడంతో రైతన్నల ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఈ నెల చివరినాటికి కూడా వర్షం పడకపోతే రైతులు అనుకున్న పంటలు కాక పంట మార్పిడి చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

విత్తనాలు నాటేందుకు సిద్ధంగా ఉన్న పొలం

ముందస్తు పంటలు వేసుకుని నీళ్లు పెట్టుకుంటున్న వైనం

వర్షాలు ఆలస్యమయితే తక్కువ కాలం పంట వేయాల్సిందే.

జూన్ 1, 2 వారాలలో వర్షాలు కురిసింటే ఎక్కువ మంది రైతులు మొక్కజొన్న వేసే వారు. కానీ నేటికీ వర్షాలు రాకపోవడం, ఈ నెలఖరికి కూడా పడకపోతే తక్కువ కాలం పంట వైపు ముగ్గు చూపాల్సిన పరిస్థితి వస్తుంది. రబీకి వెళ్లాలంటే మినుము, సోయాబీను, కొర్ర వంటి పంటలు వేసుకోక తప్పదు.

- రైతు జి.శేషన్న, భానుముక్కల గ్రామం.

ఉచితంగా విత్తనాలు ఇవ్వాలి

ఖరీఫ్‌కు వర్షాలు వెనుకబాటు అయితే రైతులకు ఉచితంగా విత్తనాలు పంపిణీ చేయాలి. ఎరువులు కూడా పంపిణీ చేయాలి. పెట్టుబడికి రుణాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలి.

- సోమన్న, కౌలు రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు.

ఘనంగా మాజీ ఎమ్మెల్సీ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ పట్టణంలో మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆయన ముందుగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అహోబిలంలో కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు, గంగుల అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. అలాగే ఆళ్లగడ్డలోని వైసిపి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, గంగుల అభిమానులు, కౌన్సిలర్ల మధ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్ గోట్లూరు సుధాకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రమేష్ గౌడ్, సిరివెళ్ల నాయకులు అబ్దుల్ సలాం, కాంట్రాక్టర్ నజీర్, రియల్ ఎస్టేట్ నజీర్‌తో పాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. **చాగలమర్రి :** చాగలమర్రి మండలంలో మాజీ శాసనమండలి సభ్యులు గంగుల ప్రభాకర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను వైసిపికార్యకర్తలు, గంగుల అభిమానులు ఘనంగా నిర్వహించారు. రాంపల్లి, గొడిగనూరు, ముత్యాలపాడు చింతలచెరువు, చాగలమర్రి, పెద్ద భోదనం, చిన్న భోదనం గ్రామాలలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించి కేకు మిఠాయిలను పంచిపెట్టారు. దేవాలయాల్లో, పేదలకు అన్నదానం చేశారు. మండలంలోని వైసిపి గొడిగనూరు సీనియర్ నాయకులు ఆ గ్రామ ఎంపిటిసి పత్తి నారాయణ, గ్రామ సర్పంచి ఛీపాటి సంజీవ రాయుడు, నానుబాల సంజీవ, రాంపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకులు తోపుల నరసింహుడు మేకల రామకృష్ణ, మేకల రఘురామయ్య, ముత్యాలపాడు శేషు రమేష్, చింతల చెరువు వేణుగోపాల్, దండిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, నరసింహారెడ్డి, చిన్న వంగలి లక్ష్మిరెడ్డి, బంగారు షరీఫ్, ప్రభుకాంతయ్య, బ్రాహ్మణపల్లె బొల్లవరపు శ్రీనివాసరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రమణారెడ్డి, ఓబుల్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, ఆయా గ్రామ నాయకులు, సర్పంచులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టారు.

కౌన్సిలర్‌కు కేక్ తినిపిస్తున్న గంగుల ప్రభాకర్ రెడ్డి

బిటి రోడ్డు నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి

- బానకచర్లలో ఎర్రమట్టి టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - పాములపాడు

బిటి రోడ్డుకు పర్మిషన్ ఇవ్వాలని, తక్షణమే బీటి రోడ్డు నిర్మించాలని బానకచర్ల గ్రామానికి చెందిన నాయకులు భాస్కర్ రెడ్డి, సుంకన్న, లక్ష్మిరెడ్డి, గ్రామస్తులు తెలుగుగంగకు భానుముక్కల నుండి ఫారెస్ట్‌లో ఎర్రమట్టి తోలుతున్న టిప్పర్లను ఆదివారం అడ్డుకున్నారు. రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇచ్చేంతవరకు టిప్పర్లను తిరగనివ్వమని గ్రామస్తులు కంపెనీ ఇన్చార్జితో తెలిపారు. వారు మాట్లాడుతూ పూర్వీకుల నుండి వేంపెంట వరకు రోడ్డు ఉందని, పర్మిషన్ ఎలా ఇవ్వరని ప్రశ్నించారు. నిత్యం ఈ ప్రాంతంలో ఎలుగుబంట్లు, కొన్ని వన్యప్రాణులు తిరుగుతున్న ఫారెస్ట్‌లో భారీ వెహికల్స్ టిప్పర్లను తిరిగేందుకు ఎలా పర్మిషన్ ఇస్తారన్నారు. భానుముక్కల టర్నింగ్ నుండి వేంపెంట వరకు బిటి రోడ్డు ఒకటిన్నర కిలోమీటర్ నిర్మించేందుకు కాంట్రాక్టర్ కంకర పరిచారని, ఫారెస్ట్ అధికారులు అనుమతులు లేవని అడ్డుకోవడంతో మధ్యలో వదిలేసి వెళ్లిపోయాడన్నారు. ప్రతిరోజు వేంపెంట, బానకచెర్ల గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారులు కంకర రోడ్డుపై వెళ్లలేక, కిందపడి గాయాల పాలవుతున్నారని తెలిపారు. రెండు రోజుల క్రితం ఓ వ్యక్తి అత్యవసర పరిస్థితులో హాస్పిటల్‌కి వెళ్లలేక మరణించినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ అధికారులు పర్మిషన్ ఇవ్వకుంటే మరింత ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

బానకచర్లలో ఎర్రమట్టి టిప్పర్లను అడ్డుకుంటున్న గ్రామస్తులు

అమర్‌నాథ్ హత్య నిందితులను శిక్షించాలి : టిడిపి

ప్రజాశక్తి - డోన్

రేపల్లి నియోజకవర్గం చెరుకుపల్లి మండలం రాజోలులో అమర్‌నాథ్‌ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర, డోన్ నియోజకవర్గ యువ నాయకులు ధర్మవరం గౌతమ్ రెడ్డి, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, మండల అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్‌లు డిమాండ్ చేశారు. టిడిపి ఆదేశాల మేరకు డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి సూచనల మేరకు ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలుడిపై పెట్రోల్ పోసి హతమార్చడం చూస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతుందని మండిపడ్డారు. తక్షణమే నిందితులను శిక్షించాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో టిఎన్‌టియుసి అజీజ్, టిడిపి జిల్లా కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్, డోన్ పట్టణ బిసి సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్, క్లస్టర్ యూనిట్ ఇంచార్జులు, బిసి కమిటీ నాయకులు, తెలుగు యువత కమిటీ నాయకులు, అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

నిలిచిన ఆర్‌బికె, సచివాలయ నిర్మాణాలు

- అద్దె భవనాల్లో ఆర్‌బికెలు
- 15 నెలలుగా చెల్లించని అద్దెలు
- నిధులు లేకపోవడమే కారణం

ప్రజాశక్తి - చాగలమర్రి

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాల నిర్మాణాలను చేపట్టాలనుకుంది. ప్రభుత్వం ఏర్పాటై దాదాపు నాలుగు సంవత్సరాలు అవుతున్నా నేటికీ పూర్తిస్థాయిలో నిర్మాణాలు పూర్తికాని పరిస్థితి నెలకొంది. ఒక్కో సచివాలయానికి రూ. 40 లక్షలు, ఒక్కో రైతు భరోసా కేంద్రానికి రూ.21.8 లక్షలు మంజూరు చేశారు. నిధులు లేకపోవడంతో కొన్ని గ్రామాల్లో పనులన్నీ నిలిచిపోయాయి. బేస్మెంట్ స్థాయిలో పనులు కాని వాటిని వెంటనే నిలిపేయాలని ప్రభుత్వం మండల స్థాయి అధికారులను ఆదేశించింది.

చాగలమర్రి మండల వ్యాప్తంగా 19 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 17 గ్రామ సచివాలయాలు, 17 రైతు భరోసా కేంద్రాలను మొదటి విడత మంజూరు చేశారు. ముత్యాలపాడులో 2, డి. వనిపెంట, పెద్దబోధనం గ్రామాల్లో రైతు భరోసా నూతన భవనాలను ప్రారంభించి విధులు నిర్వహిస్తున్నారు. మద్దూరు, మల్లెవేముల, చింతలచెరువు గ్రామాల్లో వివిధ దశల్లో నిర్మాణాలు ఉన్నాయి. మిగిలిన చోట్ల పనులు బేస్మెంట్ స్థాయిల్లోనే ఉండడంతో వాటిని నిలిపేశారు. మండల వ్యాప్తంగా 17 గ్రామ సచివాలయాలకు గాను 12 చోట్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. గొడిగనూరు గ్రామంలో పనులు ప్రారంభానికి కూడా నోచుకోలేదు. మల్లెవేముల, శెట్టివీడు, పెద్దవంగలి, చిన్నవంగలి, చింతలచెరువు గ్రామాల్లో

ఇనుప కడ్డీలు తుప్పు పట్టిన స్థితి

శెట్టివీడు లో అద్దె భవనంలో నిర్వహిస్తున్న రైతు భరోసా కేంద్రం

అద్దె భవనాల్లో రైతు భరోసా కేంద్రాలు..

రైతు భరోసా కేంద్రాలు దాదాపు 12 చోట్ల అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. రైతు భరోసా కేంద్రాలు అద్దెకిచ్చిన వారికి అద్దె డబ్బులు కూడా రాకపోవడంతో యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల వ్యాప్తంగా అద్దెభవనాల్లో కొనసాగుతున్న రైతు భరోసా కేంద్రాల్లో ఏకంగా 15 నెలలకు సంబంధించిన బాడుగలు ఇవ్వాల్సి ఉంది. ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల అద్దెలు కూడా చెల్లించే స్థితిలో కనిపించడం లేదు. గ్రామ సచివాలయాల నిర్మాణాలు పూర్తి కాని వారు పాత గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్నారు.

సెప్టెంబరు నాటికి పూర్తి

బేస్మెంట్ స్థాయిలో ఉండే పనులను నిలిపేయమని ప్రభుత్వం ఆదేశించింది. ఇక వివిధ దశల్లో ఉండే నిర్మాణాలను సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించింది. గ్రామాల్లో వివిధ దశల్లో ఉన్న భవనాల నిర్మాణ పనులు వేగవంతంగా చేస్తున్నాం. సెప్టెంబరు నాటికి నిర్మాణ పనులు పూర్తి చేస్తాం.

- కొండారెడ్డి, ఏఈ, పంచాయతీ రాజ్.

ఆత్మరక్షణకు ఆయుధం తైక్వాండో : డిఎస్‌పి

ప్రజాశక్తి - ఆత్మకూరు

తైక్వాండో ఆత్మరక్షణకు ఆయుధంలా పని చేస్తుందని ఆత్మకూరు డిఎస్‌పి ఎ.శ్రీనివాసరావు తెలిపారు. నంద్యాల స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తైక్వాండో సమ్మర్ కోచింగ్ క్యాంపు ముగింపు, సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమం ఆదివారం స్థానిక కెవికె ఇండోర్ స్టేడియంలో తైక్వాండో కోచ్, క్యాంప్ ఇన్‌ఛార్జి జి.షబ్బీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఎస్‌పి ఎ.శ్రీనివాసరావు, ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మరూఫ్ ఆసియా, కౌన్సిలర్ కె.విజయచౌదరిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ సమ్మర్ క్యాంపుల ప్రాధాన్యతను గుర్తించి ఆత్మకూరులో 60 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం మంచి పరిణామమని అన్నారు. తైక్వాండో నేర్చుకోవడం వల్ల ఆత్మస్థైర్యం పెంపొందుతుందని, ఆత్మరక్షణకు తోడ్పడుతుందని తెలిపారు. క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం అలవడుతుందని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలకు ఇలాంటి విద్య చాలా అవసరమన్నారు. ఇలాంటి విద్య నేర్చుకోవడంవల్ల భవిషత్తులో విద్య పరంగా, ఉద్యోగాల కోసం చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. శ్రద్ధతో సాధన చేస్తే ఏదైనా సాధించవచ్చని, ఇలాంటి విద్యను నేర్చుకుంటున్న విద్యార్థుల తల్లదండ్రుల ప్రోత్సాహాన్ని అభినందించారు. తైక్వాండో విద్యను నేర్పిస్తున్న కోచ్ జి.షబ్బీర్ హుస్సేన్‌ని అభినందించారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ శారీరక శ్రమ చక్కటి ఆరోగ్యాన్ని ఇస్తుందని అన్నారు. చక్కగా సాధన చేసి భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని చెప్పారు. కౌన్సిలర్ మాట్లాడుతూ ఇలాంటి కష్టతరమైన విద్యను నేర్చుకుంటున్న విద్యార్థులను అభినందించారు. అనంతరం సమ్మర్ కోచింగ్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ముఖ్య అతిథులు ప్రదానం చేశారు. అంతకుముందు తైక్వాండో క్రీడాకారులు చేసిన విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ తైక్వాండో కోచ్ షేక్ ఖాజా హుస్సేన్, జి.సామన్న, షేక్ సల్మాన్ బాష, సీనియర్ క్రీడాకారులు సుగందిని, ఇర్ఫాన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న డిఎస్‌పి, చైర్మన్, కౌన్సిలర్ తదితరులు

జెఈఈ అడ్వాన్స్‌లో సత్తా చాటిన సంజీవ వర్ధన్

ప్రజాశక్తి-చాగలమర్రి

చాగలమర్రి మండలం శెట్టివీడు గ్రామానికి చెందిన రైల్వే శాఖ లోకో పైలట్ తలారి సంజీవ రాయుడు కుమారుడు తలారి సంజీవ వర్ధన్ జెఈఈ అడ్వాన్స్ పరీక్షలో సత్తా చాట్టాడు. అల్ ఇండియా మొత్తం మీద 2179 ర్యాంకు పొంది రికార్డు సృష్టించాడు. కేటగిరీ ప్రకారం 40వ ర్యాంకు సాధించి మరొక సంచలనం సృష్టించాడు. ఇటీవల జరిగిన జెఈఈ మెయిన్స్‌లో కూడా మంచి ర్యాంకు సాధించాడు. ఇంతటి స్థాయికి తాను చేరుకోవడానికి తమ తల్లిదండ్రుల, గురువుల సహాయ సహకారాలే కారణమని విద్యార్థి అన్నాడు. విద్యార్థి సంజీవ వర్ధన్‌ను రాష్ట్ర ఆయిల్ ఫెడరేషన్ చైర్మన్ షైక్ గౌసియా బేగం, వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షైక్ బాబులల్, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షుడు రామ్ శెట్టి వీరభద్రుడు, జడ్పీటీసీ లక్ష్మి దేవి, ఉప మండల అధ్యక్షుడు ముల్లా రఫీ, చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తులశమ్మ, ఉప్ప సర్పంచ్ షైక్ మొహమ్మద్ సోహైల్, శెట్టివీడు గ్రామ సర్పంచ్ లక్ష్మి దేవి, గ్రామ పెద్దలు అభినందించారు. శెట్టివీడు గ్రామ ఆణిముత్యమని వారు ప్రశంసించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసిపి పాలనలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పసుపలతాండ, కాలే నాయక్ తాండ, బద్రి నాయక్ తాండ, పెద్దరాజుపాలెం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఎమ్మెల్యే కాటసాని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి పాలనలో కులమతాలకు, పార్టీలకు అతీతంగా అరులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక ప్రతిపక్షాలు తప్పుడు విమర్శలు చేస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివరామయ్య, ఎంపీపీ మానసవీణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సన్నల జనార్దన్ రెడ్డి, పసుపల సర్పంచ్ మోహన్ బాబు గౌడ్, వైసిపి నాయకులు డి పాపన్న, సుధాకర్ రెడ్డి ,సోమ్లా నాయక్ ,డీలర్ సోమ్లా నాయక్ మూలా రమేష్ గౌడ్, చిన్న కొండయ్య, మనోహర్ నాయక్, నాగన్న నాయక్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహ సారుథులు వాలంటీర్లు, పాల్గొన్నారు.

నాడు జన్మభూమి పేరుతో అనర్హులకు పథకాలు : ఎమ్మెల్యే

చాగలమర్రి : గత టిడిపి ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలన్నీ జన్మభూమి కమిటీల ఆమోదంతో అనర్హులైన టిడిపి కార్యకర్తలకు అందజేశారని, జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు నేరుగా అందుతున్నాయని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. చాగలమర్రి పట్టణంలోని బుగ్గ రస్తాలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి బాబులాల్, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, ఎంపిపి వీరభద్రుడు, కార్యకర్తలు, అభిమానులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించి, ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచి సోహెల్, వైస్ ఎంపిపి రఫీ, ఎంపీటీసీ ఫయాజ్, లక్ష్మిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు జిగ్గి గారి ఇబ్రహీం, ఆర్ఎస్ రమణ, మార్కెట్ యార్డు డైరెక్టర్ జాబీర్,సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, వైసిపి నాయకులు వెంకట రమణ, ఆర్ఎస్ రమణ, కొండయ్య, గేట్లమాబు, ఖాధర్‌బాష, మాబుసున్న, షబ్బీర్, మన్సూర్, ఇజాజ్, అబ్దులా, శ్రీనివాస రెడ్డి, రమణారెడ్డి, తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపిడీఓ మహబూబ్ దౌలా, ఏఈలు కొండారెడ్డి, షాజహాన్, షఫివుల్లా, ఈఓ సుదర్శనరావు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

బనగానపల్లె : సంక్షేమ పథకాల బుక్లెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

చాగలమర్రి : సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే